16 పేజీలు   సంపుటి 6   సంచిక 10   అనన్య ప్రచారంగల సినీ పక్షపత్రిక   1-11-77   1 రూపాయి

తారకావాలని ఆశపడ్డాను
వేషమిస్తే మురిసి పోయాను
భరోసాతో లొంగి పోయాను
చివరకు మిగిలింది చిప్పే!



చెట్టుకి కాయలందం, చిన్నదానికి ఎత్తులందం. అందునా బ్లౌజుకు గుడ్డ ఎంత తక్కువ వాడితే అంతగా పైకెగురుతుంది మార్కెట్! "ఛల్ మోహనరంగ"లో 'దీప'

వస్తున్న కొత్త పిల్లలు: పడుతున్న పాట్లు

ఎడిటర్స్ మెయిల్

సుదర్శన్—భీమవరం

మీరు రాసేటప్పుడు ఆడపిల్ల అమ్మాయి ఆ పిల్ల అంటూ వుంటారు. వాళ్ళంతా మీకు చిన్నపిల్లలుగానూ అమ్మాయిలుగానే కనిపిస్తారా?

తేనెలూరే రసాలూ పొంగులూ హంగులూవున్న ప్రతిఆడదీ చిన్నపిల్లలాగే కనిపిస్తుంది నాకు!

ఒక స్త్రీకోసం కత్తుకట్టిపడ్డ రావణుడూ దుర్యోధనుడూ రాక్షసులు ఎలా అయారు? వేలమందితో పోయిన శ్రీకృష్ణుడెలా దేవుడు కాగలిగాడు?

ఒక స్త్రీకోసం కత్తుకట్టిపడి అక్కడ కూడా గెలవలేని చవటల్ని ఏమనాలి మరి? శృంగారంలో పరిధులు దాటిన వాళ్ళెప్పుడూ ఆరాధనీయులే హిపోక్రసీ లేకుండా మాట్లాడుకుంటే!

దయచేసి మీ దినచర్య చెబుతారూ?

పదకొండుగంటలకు లేస్తాను. ఒంటిగంటదాకా రాస్తాను. అయిదుగంటలదాకా రెస్టు. ఏడుగంటలదాకా రాస్తాను! ఎనిమిదన్నరకి స్టార్టవుతుంది 'పని'. ఎప్పుడు పడుకుంటానో తెలియదు! మళ్ళీ పదకొండు గంటలకు లేస్తాను. ఇల్లంతా క్లీన్‌గా వుంటుంది!

టి. వి. రావు—తెనాలి

నా వయస్సు ముప్ఫయ్. నాకొకామె తెలుసు. క్రమంగా చనువైంది. అడిగితే కాదనదని ఆ చూపుల్నిబట్టీ పిగ్గునుబట్టీ అర్థం చేసుకున్నాను. అటూ ఇటూగా ఆమెదికూడా నా వయస్సే. కాని రెట్టింపు లావు వుంటుంది. ఏవరేజ్ హైట్. ఇక మీరనే ఎత్తులూ లావులూ పల్లాలూ అంటారా పిచ్చెక్కిపోతోంది ఎప్పుడెప్పుడా అని. కాని అంతంత 'సైజుల్ది' ఒప్పుకుని తీరా దగ్గరకువస్తే ఏం చెయ్యగలనని పిస్తోంది. మీ కిలాటి సమస్య ఏర్పడిందా ఎప్పుడైనా?

రెండుమూడుసార్లు ఏర్పడ్డాయి యిలాటి సంఘటనలు. ఒకావిడ, చామనచాయగా వుంటుంది. నాకంటె రెట్టింపు లావుంటుంది. మీదపడితే కదల్లేనన్నది నిజం. నోరు చాలా పెద్దది. పెదవులు మిసమిసలాడుతూ వుంటాయి. ముక్కులో కొంటెతనం కొరుక్కుతినాలనిపిస్తుంది. అంత లావైన మనిషి సిగ్గుతో కళ్ళుమూసుకున్నప్పుడు మీరన్నట్టు నాకూ పిచ్చెక్కిపోయేది. గుండ్రటి పెద్దపెద్దభుజాలూ, చేతులు చాలవనిపించేంత సౌష్టవాలూ, కుర్చీలో కూర్చున్న పోజులో కనిపించే బలమైన కాళ్ళ మధ్య కనిపించే చీరలో దూరిన సందులూ చూసిచూసి భరించలేకపోయాను. ఒక ముహూర్తంలో, తలుపులు మూసేసి ఛటాలున మీదకు లాక్కుంటే చేతులెక్కడెక్కడికో పోతుంటే అంతలావూ అంతబలమూ పీచు మిఠాయిలా కరిగిపోయింది ఐదు నిమిషాల్లో. మనం కావాలని కోరుకునే సైజులు ఎలా కావాలనుకుంటే అలా లొంగి పడుంటాయి మనకు. నిజానికి అదో అదృష్టం ఆ తీపి తెలిసిన వాళ్ళకి!

సినిమాల్లో నాయకుడు నాయికిని క్రింద నుంచి తడుముతూ క్రమంగా పైపైకి పోనిస్తూ పిరుదుల దగ్గర కౌగలించుకుని కెమెరాకు తల అడ్డంపెట్టి ముద్దు పెట్టుకుంటాడుగదా! నిజంగా ఆ నాయక పాత్రధారికి ఆ పిల్లమీద కోరిక పుట్టదా? పుడితే ఆమె ఒప్పుకుంటుందా?

కోరికన్నది అటూ పుడుతుంది. ఇటూ పుడుతుంది. కాని రోజూ నాలుగు చిత్రాల్లో నలుగురు హీరోలతో అది అలవాటైపోయాక కొత్తద్రిల్లు కాస్త తక్కువ. హీరో కావాలనుకుంటే తిరస్కరించగల హీరోయిను యీ దేశంలో లేదు. తిరస్కరిస్తే అతగాడితో పిక్చర్లుండవు! కాగా ఇష్టంలేకపోయినా అడిగినప్పుడోసారి బాత్‌రూముకు పోయిరాక తప్పదు!

కాలేజీ పిల్లలకు కల్చరు వుంటుంది. విగ్రహాలు బాగా ఎదుగుతాయి. ఎదురుగా కుర్రాళ్లు కనిపిస్తూ వుంటారు. వాళ్ళకి కుర్రాళ్ళకి పుట్టినట్టు కోరికలు పుట్టవా? మరి ఎందుకని కాలేజీ వదలగానే తలవంచుకుని ఎటూ చూడకుండా తిన్నగా కొంపలకు చేరిపోగలుగుతున్నట్టు?

అవి చిన్న చిన్న పట్టణాల్లో. ఆంధ్రదేశంలో మద్రాసంత పట్టణమేదీలేదు హైదరాబాద్ తప్ప. ఆ నగరానికి తగ్గ పేరది! కాగా దాన్ని గురించి తర్కించనక్కర్లేదు. కోరికలు కుర్రాళ్ళకి పుట్టినట్టుగానే కోమలాంగులకూ పుడతాయి. కాని కోరికలు తీర్చుకుందుకు సరైన వసతులు లేవు గనుక భయం మరింత ముంచుకొస్తుంది. కొంపలకు పోయాక పుస్తకాల బరువు టేబిలు మీద పారేసినట్టుగా కుత కుతలాడే కోరికల బరువుల్ని తలదిండ్లకేసి రుద్దేసుకుంటారు. మద్రాసులో ఆ ఖర్మలేదు. పెద్ద పెద్ద హోటల్స్. ఎవరు ఎవరో పక్కవాడి కక్కర్లేదు. అరుమైళ్ల ఆయిదు నిమిషాల్లో పోయి అరగంట గడిపేసి మరోఅయిదు నిమిషాల్లో వీధి చివర దిగిపోవచ్చు టాక్సీ. కడుపొస్తే నూటయాభైయిస్తే పొద్దున్నపోయి సాయంత్రానికి



బెసక్కుండా నడుం బంధించేసి తనకుడికాలితో ఆమె ఎడంకాలిమీద బలంగా ఒక్కతన్ను ముందుకితన్నితే వెల్లగిత్తలా వెనక్కి పడుతుందామె! పట్లూ రసపట్లూ తెలియని ప్రతివాడూ రేప్‌కు తలబడుతున్నాడీమధ్య. ఇష్టపడి లొంగిపోవాలేమో తప్పితే రోజారమణి తప్పించుకుందుకు చాలా ఛాన్సుంది యీ పట్టులో. ప్రేక్షకులిచ్చే డబ్బులకు తగిన సంతృప్తిని ప్రసాదిస్తుందో లేదో "గంగ యమున సరస్వతి"లో చూద్దాం!

ఏ బాధాలేకుండా నవ్వుతూ తిరిగొచ్చెయ్యవచ్చు కొంపకి!

పూటూరి గౌరీశంకర్—జగిత్యాల

దీవలో ఏదో ఆకర్షణశక్తి వుందంటాను. ఏమిటది?

వయస్సు రంగు సైజులు!

ఆలనాటి ఎల్. విజయలక్ష్మికీ యీనాటి జయమాలినికీ తేడా ఏమిటి?

రెండోది తాటాకుమంట. మొదటిది బొగ్గుల కుంపటి!

శ్రీప్రియ అందగా వుంటుందికదూ?

లంగా ఓణీల్లో ఏ పిల్లయినా అందంగానే వుంటుంది నాకు!

వి. ఎస్. రావు—బందరు

ప్రముఖతారకూ ప్రముఖ వ్యభిచారికీ తేడా?

మొదటిది ఫ్లష్ అవుట్. రెండోది డ్రైనేజ్!

నెహ్రూ పుట్టినరోజు నాడు సెలెక్టెడ్ అందగత్తెలెందరో సమావేశమయేవారట. ఆ రాత్రి ఆ అందగత్తెలందరూ ఆయన కళ్ళకు గంతలుకట్టి ఎవర్నో ఒకర్ని పట్టుకోమని పక్కలకు తప్పుకునే వారట. ఆయనకు ఎవత్తె దొరికితే ఆమెను ఆ రాత్రికి అక్కడ ఒదిలేసి తక్కినవాళ్ళు వెళ్ళిపోయేవారట. ఒకగ్రంధంలోవచ్చింది యీ వార్త! కామెంట్ ప్లీజ్?

పెద్దవాళ్ళ సుఖాల గాధలు 'లీలలు'! పేదవాడి సుఖాలు పోలీసుగాధలు!

ఇందిరాగాంధీ తండ్రి ఎదుటనే త్రాగేదట! ఎంతోమందితో తిరిగిందట? నమ్మమంటారా?

కుల్‌దీప్ నయ్యరంతటివాడు అబద్ధాలు రాస్తాడా—ఒక్క బిజూపట్నాయిక్ ఇంట్లో మూడువందల మందుబాటిల్స్ దొరికాయన్నది యింతవరకూ రాయలేదుతప్ప!

మళ్ళీ సరిహద్దు దేశాలతో ఒకయుద్ధం వస్తుదంటారా?

ఈసారి వస్తేగిస్తే డ్రింక్‌వార్ ఒక్కటే రావచ్చు?

నాకుతెలిసిన ఒక అమ్మాయివుంది. పద్దెనిమిదేళ్ళు. సన్నంగా నాజుగ్గా అందంగా వుంటుంది. అడిగాను. ఒప్పుకుంది. కాని ఏమీ చెయ్యనివ్వలేదు సరిగదా ఎక్కడ ఏం చెయ్యబోయినా 'నొప్పిబాబోయ్' అని తప్పించుకుని పారిపోయింది. ఏమిటామెలో లోపం?

తొలిసారి చాలామందికుంటుంది యీ భయం కోరికతో జతకలిపి. కోరికను భయం ఓడిస్తుంది. ఒక్క బాటిల్ బీరుతో ఒదుల్తుందా భయం. నేనల్లాగే చేశాను ఒకసారి. మరిమాట్లాడలేదు. పారిపోలేదు. బట్టఇతికే బండలా తయారైందిప్పుడు!

ఎడిటర్ను మెయిల్

బచ్చువీర్రాజు—రాజమండ్రి

అందంతోబాటు నటనా ప్రతిభ కూడావున్న అనిత ఎందుకు వెనకబడట్టు?

ఎవడో ఒకమగాడు దగా చేశాట్ట! సృష్టంతా అంతే అనుకుని వుండచ్చు, అస్త్రసన్యాసం చేసింది!

కె. పురుషోత్తమపాత్రో—కంచరపాలెం

మా ఇద్దరికథ చిత్రంకంటె ఖైదీకాళిదాసే బాగుంది. కాని మా యిద్దరికథకు వస్తున్న వసూళ్ళు కాళిదాసుకు రావడంలేదు. కారణం?

శాస్త్రిగారి సొంత పెళ్ళాం బంగారపు బొమ్మలావుంటుంది వెనకలూ ముందులూ ఫెళ ఫెళ్ళాడిపు. కాని ఆయన మాత్రం పక్కవీధిలో ఓ 'పల్లపంది' కి రెండంతస్తుల మేడకట్టించి యిచ్చి క్రమంగా కాబూలప్పులపాలై పోయాడు. ఆ పందిలో ఏముందని అతణ్ణి అడగండి. ఏంచెబుతాడో అదే మీ ప్రశ్నకు జవాబుకూడా!

మీ పాతకుందరూ మీకు గుర్తుంటారని అన్నారు. వన్నే మరచిపోయారను కుంటున్నా....?

ఎలామరచిపోతాను? ఆ మధ్య ఓ పత్రికలో సుకన్యగురించి ఏదోరాశారటగా మీరు! ఆమె ఆనందించి మిమ్మల్ని ప్రశంసించింది నాదగ్గర. సరా!!

ఇమంది బుజ్జి—భీమవరం

మా వీధిలో ఓ 'దుకాణం' వుంది. తల్లికి నలభై ఏళ్ళున్నా అప్పు షావుకారుజానకిలా వుంటుంది. కూతురు రోజారమణిలా వుంటుంది. వృత్తికి శాస్త్ర కొత్తకూడా. మీరే యీ వూరొస్తే ఎవర్ని ఎన్ను కుంటారు?

కళ్ళుదూ నవ్వూకూడా జానకివేఅయితే మొమ్మాటికీ తల్లినే ఎన్నుకుంటాను. సంతృప్తికి పాండ్స్ విదర్శనంగా నిలబడతాయి. అక్కడే సాధ్యమా సంతృప్తి. కూతురికి పింపుల్సుకూడా వుంటాయా—!

మనుగోలలో రొమెన్స్ ఘటాలో రామారావు జయప్రదను అనేకసార్లు కాళ్ళతో గొట్టేశాడు ముందుభాగాలమీద. ఏమని పించింది మీకు?

మొరటుతనం మితిమీరితేనే కరుగుతారు కొందరాడాళ్ళు. బాగా ఎదిగింది పిట్టంకగా కనిపిస్తున్నా!

సుదర్శన్—భీమవరం

అక్టోబరు 1 న ఆంధ్రరాష్ట్రం పుట్టిందా? రామరామ! (పెళ్ళికాని పెళ్ళి ప్రకటన!)?

అక్టోబరు 2 గాంధీగారి రోజు. మందు దొరకదు. కాగా ముందే కావలసిన దానికి అదనంగా తెచ్చేసుకుని కొట్టేసి



దొంగ తనంగా దొరికే ఆడదానిలో తీపి ఎక్కువ వుంటుంది. అందునా ఇళ్ళలో కాకుండా ఏ చెరువు గట్టునో చెట్లచాటునో దొరికే పిల్లలో మరింతతీపి వుంటుంది. ఈ తీపి నాలుగ్గోడల మధ్య రమ్మంటేరాదు. శారద యిలా కృష్ణకోసం తోట్లంట పడి ఏపెద్ద కొంపకు పరువు తేబోతోందన్నది 'ఇంద్రధనుస్సులో' తెలుస్తుంది.

వుంటారు ఆయన ఆత్మశాంతిని కోరుతూ!

ఈ రోజుల్లో రిక్షాల్లో పోతున్న ఆడా మగలను చూస్తే మొగుడూ పెళ్ళాలా అక్కా తమ్ముళ్ళా అనిపిస్తోంది. ఎలా తేల్చుకోవడం?

రాసుకుంటూ అదోలా చూసుకుంటూ కూర్చుంటే మొగుడూ పెళ్ళాలు కారు. మొగుడూ పెళ్ళాలయితే కొత్తగా అందులో కూర్చుని రాసుకోవలసిన ఒరుసుకోవలసిన పనివుండదు. అక్కా తమ్ముళ్ళయితే ఆధోరణి తెలుస్తూనే వుంటుంది. అక్కల్లాటి వాళ్ళమీద పడిందన్నమాట మీదృష్టి యిప్పుడు! కానివ్వండి! శుభం!!

పెళ్ళయిన వాళ్ళకీ కాని వాళ్ళకీ కూడా వేళ్ళాడుతోంది ఒక చెయిన్ మెడలో! ఎలా గుర్తుపట్టడం?

అయినా కాకపోయినా అది మీకద్దం రాదు అసలంటూ బొనసిపించుకో గలిగితే!

మేనరికం పెళ్ళిళ్ళమీద మీ అభిప్రాయం?

చాలాచోట్ల పిల్లలకు యిద్దరిపోలికలూ వుండవు!

మన పద్మశ్రీలు యిద్దరూ కలిసి ఆంధ్రదేశంలో శివాజీకి వున్న పేరు కాస్తా ధ్వంసం చేశారంటాను. మీరేమంటారు?

తోడులేనిదే పోదు రాచపీనుగ!

ఏ విషయంలోనైనా జీవితంలో ఒకసారి చేసిన తప్పుకు నేడు బాధపడుతున్నారా మీరు?

నాకు నిన్న అన్నది గుర్తుండదు. తప్పో ఒప్పో రేపు చెయ్యబోయేదాన్ని గురించి పథకం వేసుకోవడమే యీ నాటి నాపని!

మా వూళ్ళో ప్రొద్దున్నే హోటళ్ళతోబాటు తెరిచేస్తారు బ్రాందీ షాపులూ కూడా. కామెంట్ ప్లీజ్!

ఎప్పుడో యాక్సిడెంటుగా తప్పితే పగలు తాగే వాడు పరమ పాపిష్టి. ఏదీ సాధించలేడు జీవితంలో!

ఓ ప్రముఖ పత్రికకు ఒకథ పంపితే అది భద్రంగా తిరిగొచ్చింది నాకు. కాని సరిగ్గా అదే ప్లాటుతో ఒకథ ఒరచయిత్రి పంపితే ప్రచురించేశారు. కారణం?

ఆడదానికీ ఆడపేరుకీ వున్న డిమాండది. వెనక నాకో రచయిత్రి ఒక రచన పంపింది. పేరున్న రచయిత్రి కదా అని చదవకుండా కంపోజ్కు యిచ్చేశాను. ప్రూఫులో ఓ దోసెడు కామాలు ఏరి పారేశాను. కొన్ని అక్షరాలూ మాటలూ అర్థంకాక అలాగే ఒదిలేశాను. సెంటెన్స్ కంటిన్యూయిటీ కూడా లేకపోయేసరికి అదంతా నేనే తిరగరాశాను! ఆదోరకం ఖర్మ!!

ఎన్. వి. శేషగిరి—హైద్రాబాద్

ఆడదాని అందం పైకిపొంగే పొంగుల్లో వుందా? లోపలదాచుకునే పలాల్లోవుందా?

పైనుండేవి గిలకలు మాత్రమే. బకెట్ పారేసి లోతుల్లోంచి తోడుకుంటే వచ్చేవి మాత్రమే అసలు సిసలైన అందాలు. పొంగులూ పల్లాలూ పరస్పరం విడివడనివి!

ఒక పత్రికలో జయసుధ జాకెట్టు కొల్తలు చూసినప్పట్నుంచీ నామిత్రుడు యిలోకం లో లేడు. వాటినే చూస్తూ కనబడని వాటిని వూహించుకుంటూ ఏదో లోకంలో విహరిస్తున్నాడు. అతడికి మీరిచ్చే సలహా ఏమిటి?

హైదరాబాద్ గొడ్డుపోయిందనుకోను నేను. అసైజు జాకెట్టు ఒకటి కుట్టించి ఏసుల్తానా బేగానికో వేయించి అందులో జయసుధను వూహించుకుంటూ రామరామ కృష్ణకృష్ణ అనేసుకోమనండి ఓసారి. దెబ్బతో దిగొస్తాడు యీ లోకంలోకి!

"ఏమగాడైనా నాకు లొంగకపోతే అతడు చూస్తుండగా బేతింగ్ డ్రెస్లో స్నానం చేస్తాను. అప్పుడు లొంగిపోతాడు" అంది హిందీ తార రేఖ ఒక పత్రికలో! కామెంట్ ప్లీజ్?

ఆమెమీద నాకు దురభిప్రాయంలేదు. పైగా జాలివేస్తోంది! బట్టవిప్పితే తప్ప లేవలేని ఆదొర్భాగ్యుణ్ణి గురించే నాబాధ!

సొప్తవాళ్లోగాని తొడల్లోగాని నడుం వూపుల్లోగాని జ్యోతిలక్ష్మికి సరిరాదు జయమాలిని. మరి జయమాలినికి యింత డిమాండ్ రావడానికి కారణం?

నిర్మాతల అభిరుచుల సీజన్లు మారుతూ వుంటాయి. ఈరోజుల్లో తొడలన్నవి ఎంతపల్లగావుంటే అంతడిమాండ్. ఒరులులేని బావుల్లో తెగ వూరతాయి నీళ్ళు!

వింధ్య సాత్పురాలంత సొప్తవాలున్న ఆడదానికి నడుం ఎంతుండాలి? అలాటిదాన్ని అనుభవించే మగాడికి మగతనం ఎంతుండాలి?

నడుం యింతేవుండాలన్న ప్రబంధ వర్ణనలు సర్వత్రా నప్పవునాకు. ఎత్తులకూ వెడల్పులకూ సరిపడా బలంగానే వుండాలి అదికూడా. మగతనానికి కొల్తలులేవు. వుండనక్కర్లేదుకూడా. అర్జంటుగా లేచిపోకుండావుంటే అదే చాలు ఆడదానికి!

ఒకమ్మాయివుంది. వయస్సు పాతికేళ్ళు. పెళ్ళయింది. పిల్లలున్నారు. మొగుడు అంత మంచివాడుకాడు. కాని ప్రతిరోజూ సుఖం బాగానే యిస్తాడు. తనచంకలోవున్న పాపను నాకందిస్తూ వేళ్ళూ ఒళ్ళూ తగిలిస్తూ పైటజారుస్తూ అదోలా చూస్తుందామె. మొగుడన్నవాడు ఎలాటివాడైనా తనకు కావలసినంత సుఖమిస్తున్నాడుగదా, మరి నన్నెందుకు వాంఛిస్తున్నట్టు!?

బుద్ధిలేక! జాలేస్తోంది ఆమెను చూస్తే! ఇలాటివిషయాలు పత్రికల్లో ప్రశ్నలదాకా తేవచ్చా తీరుబడిగా!

ఎడిటర్స్ మెయిల్

ఎం. బాబు—హైదరాబాద్

ప్రేమలూ ప్రేమవివాహాలమీదా మీ అభిప్రాయం ?

ప్రేమకూ కామానికీ కొద్దితేడా తప్పితే పెద్దతేడాలేదు నాదృష్టిలో. ప్రేమ అన్నదికూడా శారీరక ఆకర్షణలనుంచే పుడుతుంది. అందగత్తె కానిదాన్ని ఆకర్షణ లేనిదాన్ని ఎవడు ఎక్కడ ప్రేమించాడో ఒక ఉదాహరణ చెప్పండి చూస్తాను ! కాగా ఆకర్షణ మినహా ప్రేమల్నీ త్యాగాల్నీ ఒట్టి హంబగ్ అంటాన్నేను. ఆకర్షణకు ప్రేమఅని పేరుపెట్టి చేసుకున్న పెళ్ళికీ పెద్దవాళ్ళు సమకూర్చి జరిపేపెళ్ళికీ తేడాలేదు. రెండూ ఒకటే. దైనందిన జీవిత సమస్యల్లో పడ్డాక మాత్రమే ఒకరి గుణం ఒకరికి తెలిసివస్తుంది.అప్పుడు ఏడుస్తారు పొరబాటుఅనో అదృష్టమనుకునో ! ప్రేమవివాహాలకంటే పెద్దవాళ్ళు జరిపిన పెళ్ళిళ్ళకు చెందిన జీవితాలే ఎక్కువ సంఖ్యలలో బాగుంటున్నాయి !

పిట్టా బాబూరావు—హుబ్లీ

మందులేకుండా మీరు శృంగారకాండ సాగించలేరా ?

పెసరట్టు యిష్టం లేదంటానా—దానికి కాస్త ఉప్మా అల్లంచెట్నీ జతపడాలంటేనేతప్ప !

ఫోటోలో మిమ్మల్నిచూస్తుంటే మందుకూ మగువకూ అలవాటుపడ్డ ముఖంలా కనబళ్ళేదు. ఏమంటారు ?

తాగేవాడు తాగినట్టుగా కనిపించడంకంటే అసహ్యం మరొకటి కనబడదు నాకు ! తూలిపోవడం నాలిక తడబడుతున్నట్టు మాట్లాడ్డం కళ్ళుఎర్రబడిపోవడం నరాల బలహీనతకు నిదర్శనాలు! అలాటి దౌర్భాగ్యులకు నాదొకసలహా. తాగొద్దని! ఇక మగువసంగతి—అది మగువకుమాత్రమే తెలుస్తుంది. మీకెలా తెలుస్తుంది ! ?

ఎన్. టి. ఆర్. కోసం జయసుధ జయప్రద త్వరలో ఒక్కొక్కపిల్లను కనడం మంచిది. లేకపోతే ఆయన కోరికా ఆశయం నెరవేరవు. ఏమంటారు ?

మీకా సందేహం అక్కర్లేదు. ఆ యిద్దరూ ఆయన మునిమనవళ్ళతో కూడా నటించడానికి అవసరమైన పథకాల్లోనే వున్నారు. !

మన హీరోయిన్లంది 'ముసలి' టేస్టు ! ఎలా ఒప్పుకుంటున్నారు తండ్రుల్లాటివాళ్ళు పిర్రలు బాదేస్తుంటే ?

తనకంటె వయస్సుమీరినబాగాచక్కటి ఒళ్ళున్న మదవతుల్ని కోరుకోవడం లేదూ పడుచు కుర్రాడు ? అలాగే



చిన్న రోలర్ నడిచినా జాడలు పడతాయి నేలమీద. రోడ్డు రోలర్లు పోయినా జాడన్నది కనబడదు ఆడదాని విషయంలో. అది సృష్టి సహజం. గోడకేసి కొట్టిన బంతి వెనక్కి వస్తుంది. గోడకేమీ జరగదు. ఆడదీ అంతే అన్న సృష్టి సిద్ధాంతాన్ని దేన్నో వివరిస్తోం!క్కడ దీప! "అందాల రాజా"లో చూస్తారు !

పడుచుపిల్లలకు ముసలిరుచి తగిలిందా యిక అంతే! తనకంటె పెద్దవాడితో కన్నెరికం జరిపించుకున్నపిల్ల సాధారణంగా కోరుకోదు పడుచుకుర్రాణ్ణి!

శృంగారంలో ఆరితేరిపోయిన ఒక గొప్పింటి చదువుకున్నపిల్లని ఆమె గతం తెలియక ఒకడాక్టరుకుయిచ్చి పెళ్ళిచేశాము. పెళ్ళయినతర్వాతకూడా ఆమె తనపాత కాతాలు ఒదులుకోలేదు. పాపమాడాక్టరు విసిగి వేసారిపోయాడు. ఆమె తల్లిదండ్రులూ అన్నలూ అక్కలూ ఆమెనే సమర్థిస్తూవున్నారు. ఒకరోజున ఆమె అన్న డాక్టర్నుకొట్టి చెల్లెల్ని తీసుకుపోయాడు. విడాకులకామె యిష్టపడడంలేదు. కాపురం చెయ్యదు. ఆ డాక్టరుకు మీ సలహా?

మీరుచెప్పిందీ మీకుతెలిసిందీ అంతా ట్రూత్ అనిపించడలేదు నాకు. కాని మొగుణ్ణికొట్టిన అన్నతో పుట్టింటికి పోయిందంటేనే వస్తోంది కాస్త అనుమానం! ఆ డాక్టర్ను ఒక అందమైన దాల 'స్టెప్నినీ'ని చూసుకోమనండి కొంతకాలంపాటు. వార్తతెలియగానే పరుగెత్తుకొస్తుందా భార్య కూలిపోనున్నకొంప సరిదిద్దుకుందుకు. అప్పటికీరాదా ఆ దుకాణాన్ని అలాగేసాగించుకోమనండి సరుకంతా ఒట్టిపోయేదాకా. తర్వాత జీవితాంతం నరకం అనుభవించేది ఆవిడే-ఆడాక్టరుకాదు! ఈస్టెప్నినీపోతే మరొకటివస్తుంది!

సంఘమిత్రి—మడకశిర

ముక్కోటి ఆంధ్రులూ మూడుదశాబ్దాల పాటు ముచ్చటగా పాడుకునేట్లు సిరిసిరి మువ్వకు పాటలువ్రాసిన వేటూరి యీనాడు "తిక్కరేగిందా తిమ్మిరెక్కిందా తిక్కరేగి తిమ్మిరెక్కి పైటజారిందా?" అంటూ యమగోల పెడుతున్నారేమిటి?

ఆభాషారాయగలను, యీభాషారాయగలను అన్న ప్రశంసలందుకుందుకు. ఈ ఉభయభాషా ప్రావీణ్యం కొద్దిమందికే వుంటుంది! ఆయనకు నా అభినందన!!!

బి. మునిరాజు—రమణ్-కొత్తపల్లి

అడవిరాముడులోని జయప్రదకూ దొంగలకుదొంగలోని జయప్రదకూ ఎక్కడో ఏదో తేడా కనిపిస్తోంది. ఆ తేడా ఏమిటో చెప్పగలరా?

జయప్రదేకాదు ప్రతి ఆడపిల్లాకూడా ఒక్కొక్కరోజు ఒక్కొక్కలా కనబడుతుంది నాకంటికికూడా. వస్త్రధారణ హుషారు పక్కనున్నమగాడు గతరోజంతా రెస్టులేకపోవడం రెస్టు బాగా వుండడం ఎన్నోవుంటాయి కారణాలు! ఒకటిమాత్రం చెప్పగలను. ఒళ్ళులేకపోతే యిబ్బందిలేదుగాని అది నీరసపిల్లిందంటేనే మరింత యిబ్బంది! బాగా యిబ్బంది పెడుతోందిప్పుడు మన్ని!

వై. శేషారావు—విశాఖ

యమగోలలో ఒక డ్యూయెట్ లో రామారావు కొట్టినప్పుడు పిర్రలకుబదులు అక్కడఎముకలు కనిపించాయి స్పష్టంగా! పడుచుపిల్లల్లో ఏమిటింతమార్పు! కాస్త కండ పెంచుకోమని చెప్పరాదూ?

ఎలాపెంచుకోవాలని మననే అడగొచ్చు ఆతర్వాత మనకిమాత్రమేమితెలుసు! ఆమె వెంటనే దీపను కన్సల్టుచెయ్యడం ఎంతైనా అవసరం.

జయప్రదేకాదు. చాలామంది కాలేజీపిల్లలు కూడా మరీ చిక్కిపోతున్నారు ఎండు నక్కల్లా. అది ఫాషన్ అయితే మరి ఆడతనానికి నిరూపణ?

ఎక్కడ ఎంతకండవుండాలో అక్కడ అంతకండ వుంటేనే అందం ఆడదన్న దానికి. కాలేజీపిల్లలు చిక్కిపోవడానికి కారణం ఏవయస్సుకి ఏదికావాలో అది లేకపోవడం, తీర్చుకోలేకపోవడం, భయాలూ కారణాలు. పెళ్ళయినతర్వాత కండపడుతుంది చాలామందికి. ఎందుకో ఊహించుకోవచ్చు!

రుక్సానాసుల్తానా ఏంచేస్తున్నట్టుయిప్పుడు?

సుశీలానయ్యర్ గా పేరుమార్చుకుంది ప్రొహిబిషన్ పేరుతో జనతాను నాశనం చెయ్యడానికి!

సంజయ్ కీ రుక్సానాకూ గల అనుబంధాన్ని గురించి విమర్శించే వాళ్ళకి రుక్సానా దొరికితే ఒదులుతారా?

ఇంకొకడికి దొరికింది గనుక విమర్శ. తనకి దొరికితే డబుల్ ఎమర్జన్సీ డిక్లేర్ చేసి మరో పాతికివేల మందిని కోసెయ్యడానికి అనుమతి యిచ్చేస్తాడు. ఆమెకదో సరదా! హాయిగా పడగ్గది పావనం చేసుకోక ఆ అందాలకింత అసహ్యకరమైన టేస్టిచ్చాడు భగవానుడు! అదొకటే నాబాధ !

అలవోకగా పడుకుని అదోలా చూస్తూ పైటజార్చి చిరునవ్వుతో రుక్సానా మిమ్మల్ని పిలిస్తే మీరేం చేస్తారు ?

పడుకుంటే చాలు—ఒంటరిగా దొరికితేచాలు, అలవోకలూ అదోలాచూడడాలూ పైటజారడలూ యివన్నీ జరిగేంతవరకూ ఆగుతాడా మగాడు ఆ రూపం ముందు! అమాంతం మీదపడి గంటో అర్ధగంటో తాహతుమేరకు తంటాలుపడి తనువును ఆఒంపుసొంపుల్లో పారేసి తరిస్తాడే తప్ప! ఆ గుణాన్ని ఏవగించుకోవచ్చునేమో తప్ప విగ్రహాన్ని కాదనడానికి అది పోసుకుందుకూ నేను కుల్ దీప్ నయ్యర్నీ జనార్ధన్ టాకూర్ నీ కాను !

ఎస్. ఆర్. కృష్ణ—ఆముదాలవలస

మనిషికి పెక్సు ఒక్కటే పరమావధి అంటారా ?

చస్తే అనను ! తిండి పరమావధి. కాని తిన్న తర్వాత కావలసింది అదే కదా? తిండి సెక్సు నిద్ర యివిమూడూ ముఖ్యం మనిషికి. పోలిటిక్స్ అంత చండాలంకావుగదాయివి! ఏం? మీకు సెక్సక్కర్లేదా స్వామీ! .... అదృష్టవంతులు!!

(తరువాయి 13 వ పేజీలో)

కన్నెమెరాలో కూర్చుని చరిత్రలు
తెగ చదివాను నేను
సవేరా అంతకంటె పెద్దది. పైగా
లేటెస్టు. నాకూ తెలుసు చరిత్రలు



నడుందగ్గర ముడతలు అనుభవాలకధలకు అద్దాలు. రక్తబిగి ఒంట్లోజిగి వున్నంతవరకూ అవికూడా ఒక ఆకర్షణే ఆడదానికి. బాక్సాఫీసుప్రాంతాల్ని బలంగా భద్రంగా కాపాడుకుంటోంది జయమాలిని అని నిరూపించడానికి ఇలా కూర్చోబెట్టి యీ ఫోటోతీశారు 'ప్రయాణంలో పదనిసలు' నిర్మాతలు! ఆ కాలు అటునుంచి యిటు తిప్పుతుందేమో ఆచిత్రంలో చూద్దాం!

పరకాయ ప్రవేశం

నమస్కారం రామారావుగారూ!

నమస్కారం! గౌరవాల్లేనిచోట నమస్కారాలు దేనికి?

మీపట్లనాకు గౌరవంలేదన్న భావం ఎందుకు కలిగింది మీకు?

గౌరవమున్న వ్రాతలేనా మీరు నా గురించి వ్రాస్తున్నవి?

మీపట్ల నాకెప్పుడూ గౌరవంవుంది. నిజం చెప్పాలంటే మరెవరిపట్లా లేనంత గౌరవం వుంది.

ఏమిటి దానికి నిదర్శనం?

నిదర్శనం కావాలా గౌరవానికి!

మీరు హిపోక్రసీ అని ఒకపదం వాడుతూ వుంటారు—అది మీలోనే వుంది మేగ్జిమం. లేకపోతే నామీద మీకు గౌరవం వుందంటారా? పైగా గౌరవాన్ని ఎలా నిరూపించుకోవాలంటారా!

అవును! నిజంగా అడుగుతున్నా. నేను హిపోక్రాట్‌నని మీరనుకుంటే అది మీకున్న హక్కు!

మాచిత్రాలను గురించి మీరువ్రాస్తున్నదేమిటి? నాకు చరిత్రలు తెలియవా? కాకమ్మ కథలుతీసి చారిత్ర్యకాలని భ్రమపడుతున్నానా?

చాణుక్య చంద్రగుప్తగురించేనా మీరు మాట్లాడుతున్నది?

అక్బర్ సలీం అనార్కలిని గురించి కూడా!

ఆచిత్రమింకా మేము చూడందే!

మరి చూడకుండా అవహేళనగా సమీక్ష ఎలా వ్రాయగలిగారు?

అందులో అవహేళన ఏముంది! మీరు తీస్తున్న చారిత్ర్యకాల్లో చరిత్ర అన్నది అంతగా వుంటోంది అని చెప్పడానికి మాత్రమే అదివ్రాశాను!

దాన్నే అవహేళన అంటారు.

వ్యంగ్యంవేరు, అవహేళనవేరు అనినాకు తెలుసు. దయచేసి మీరు కూడా తెలుసుకోగలిగితే....

మేము మీవద్ద చదువుకుని బాగుపడదల్చుకోలేదు.

సారీ ఎందుకంత సీరియస్‌నెస్సు?

లేకపోతేమాకు చరిత్ర తెలియదని ఎంత ధైర్యంగా అనగలిగారు మీరు! మీరేమిచదువుకున్నారో మాకు తెలియదుగాని మేము గాడ్యుయేట్లము!

నేను తర్డుఫారం చదువుకున్నాను. చరిత్ర పరిజ్ఞానం బి. ఎ. చదువుకుంటేనే వస్తుందంటారా?

వాదించదల్చుకోలేదు మీతో.

వాదించడంగా నేను భావించను. చరిత్ర తెలిసివుంటే చరిత్రమీద మమకారం వుంటే చంద్రగుప్తుణ్ణీ అలెగ్జాండర్ని కలవగలరామీరు! పైగా చంద్రగుప్తుడు అలెగ్జాండరుమీదకు ఎగిరిదూకుతాడా! ఎంత ధైర్యం వుండాలిమీకు అంత స్టంటు చరిత్రగా సృష్టించడానికి?

చంద్రగుప్తుడు అలెగ్జాండరు మీదకు ఎగిరిదూకలేదని మీరు నిరూపించగలరా?

నిరూపించలేను!

మరి? అది సరికాదని నిరూపించలేనప్పుడు మేము చిత్రించింది తప్పని ఎలాచెప్పగలరు?

వేలాది లక్షలాది యోధానుయోధులతో కూడిన కాల్బలం ఆశ్వికబలంగల దేశాధినేతలు ఒకరి మీదకు ఒకరు చెట్టు కొమ్మ పట్టుకుని ఎగిరి దూక్కుంటారా!

దూకుతారు! తప్పేముందందులో?

అది సరే! చంద్రగుప్తుడూ అలెగ్జాండరూ కలుసుకోవడం జరిగిందా చరిత్రలో?

కలుసుకోలేదని మీరు నిరూపించగలరా?

కలుసుకున్న ఆధారాలు చరిత్రలో లేవు!

ఏ చరిత్ర చదివారు మీరు?

కన్నెమెరాలోవున్న చరిత్రలన్నీ చదివాను!

మేము సవేరాలో చదివాము మీకు తెలియని కొన్ని చరిత్రలు! వాళ్ళిద్దరూ కలుసుకున్నారు?

ఎక్కడ? సవేరాలోనా!

అదే అవహేళన అంటాను!

సారీ! చిన్న జోక్!....చెప్పండి!

ఏమిటి చెప్పేది! మీ వయస్సెంత నాతో జోక్ వాడుటకు?

మీవయస్సెంత మీకు తెలిసిందే చరిత్రగా స్థిరీకరించేందుకు!

మేము లక్షలు ఖర్చుపెట్టి చిత్రాలు నిర్మిస్తున్నాము. ప్రజలకు ఏదికావాలనుకుంటేఅదియిస్తాము.చూపిస్తాము!

నేను ప్రజల్లో ఒకణ్ణికానా?

నాకెప్పుడూ నాకుతెలిసిన ప్రజల్లో కనబడలేదు మీరు!

సరే అలాగే అనుకుందాం. కాని మీకుతెలిసిన ప్రజలుకూడా మీచాణుక్య చంద్రగుప్తను ఆదరించలేదే!

చరిత్ర చెప్పడం వరకే మనడ్యూటీ. ఆదరించలేదనుకుంటే అది వారి అగ్నానం!

మనది అగ్నానమనుకోవచ్చును గదా?

ఆ హక్కు వారికిలేదు!

ఎందువల్ల?

మనం అన్నీ తెలిసినవిగ్నానులంగనుక!

అవి వాళ్ళనుకోవాలిగదా?

మీరనుకోవడంలేదు. అది వాళ్ళమీద రుద్దుతారేమి?

వాళ్ళు అజ్ఞానులైతే మీ చిత్రాలనుఎన్నిటిని ఘనంగా ఆదరించలేదు? వందలాదిరోజులు చూడలేదు?

అవన్నీ నేను చరిత్రల్ని రీసెర్చి చేసి తీసిన చిత్రాలు కావు!

మరి యిప్పుడెందుకు రీసెర్చి చేశారు?

చంద్రగుప్తుణ్ణీ అలెగ్జాండర్ని కలవడానికి!

మీరు కలిపారా చరిత్రలు కలిపాయా?

మేమే కలిపాము. అదే చరిత్ర!

బాగుంది! .... మరోప్రశ్న! అక్కినేనిని కూడా వేసుకుని మరోచిత్ర మేదైనా నిర్మించ దల్చారా?

అలాటి చరిత్ర ఏదైనా దొరికితే తప్పక ప్రయత్నిస్తాము!

అక్బర్ సలీం అనార్కలిలో యుగంధరునిపాత్ర యివ్వవచ్చుగా?

అక్బరుకాలంలో యుగంధరుడు ఎలా వస్తాడు?

చరిత్రలు రీసెర్చిచేస్తే రాకుండాపోతాడా?

రావచ్చు.కాని ఏదోఒకనాడు ఆపాత్రమేమే ధరించాలన్న కోరిక మాకుంది!

కాని మీకంటే ఆయనే బాగా నటించాడన్నారు ప్రేక్షకులు. అందుచేత మీకంటె యుగంధరుడుగా ఆయనే రాణించవచ్చును గదా!

అయన మాబ్రదర్! ఎవరురాణించినా ఒకటే. కాని ఆయనకంటె యుగంధరుడి పర్సనాలిటీ మాకుంది!

యుగంధరుడు మీలాగే వుండేవాడని మీరు ఎలా నిరూపించగలరు?

ఆయనలా వుండడన్నది చరిత్రలో వెల్లడయిందిగనుక!

మీలా వుంటాడనుకుందుకు ఆధారం ఏమిటి?


నాలా వుండడని మీరెలా నిరూపించగలరు?

కన్నెమెరాలో ఒక యం.ఎ. పి. హెచ్. డి.వ్రాసిన ఒక చరిత్రపరిశోధనలో ఆయన వర్ణనవుంది. నేనుచదివాను!

కన్నెమెరా కన్నెమెరా అంటున్నారు తెగ. సవేరా అంతకంటె పెద్దది. పైగా లేటెస్టు.

చాలా సంతోషం!

మీసంతోషంతోనూ దుఃఖంతోనూ మాకు నిమిత్తంలేదు. మీలిమిట్స్‌లో మీరు రాసుకోవడం మంచిదని మా సలహా!



జ్యోతిలక్ష్మిలా వుంటానన్నారు నలుగురూ ఎన్నెన్నో ఆశలతో చేరాను మద్రాసుకు కలలు కరిగిపోయాయి:చిప్పేమిగిలింది చివరికి

చోటాతార సొంత కథ



ఆమె ఏమిటాలోచిస్తోందో అతడు గుర్తించడు. గుర్తించినా గుర్తించనట్టు నటించక తప్పదు. ఇలా ఇంత ఒంటరిగా పడగ్గదిలో పక్కమీద యింతింత ఎత్తులూ లావులూ ఎదురుగాపారేసి కూర్చుంటే అంతనిష్కామశుద్ధితో కబుర్లు చెప్పి బయటపడిపోవడానికి ప్రయత్నిస్తున్నాడేమిటి అన్న నిరాశ రగిలినప్పుడే ఆడది ఆచూపు చూస్తుంది. తనుగా మనస్సు విప్పిచెప్పలేని చూపది. 'గడుసు పిల్లోడు' లో మంజుల శోభన్‌బాబు!

జ్యోతిలక్ష్మి అని పేరుపెట్టారు నాకు స్కూల్లో అందరూ.

ఏవే జ్యోతిలక్ష్మి అని పిల్చేవాడు మాబావ. అక్క కొంచం మూతిముడుచుకుని అదోలాచూసేది బావకేసి. నిండుగా పైటవేసుకుంటాను. చక్కగా లంగా కట్టుకుంటాను. మరి నన్నెందుకు జ్యోతిలక్ష్మి అనేవారో నాకింతగా తెలియలేదు.

'జ్యోతిలక్ష్మిలా వుందిరా'.... అన్నాడు ఓ కుర్రాడు యింకోకుర్రాడితో నేను పుస్తకాలు గుండెలమీద పెట్టుకుని మెల్లగానడిచిపోతుంటే.

ఇంతచక్కగా బట్టలుకట్టుకుని పవిత్రంగా పోతుంటే వీళ్ళు నన్ను జ్యోతిలక్ష్మి అంటారేమిటి అని ఆలోచించుకునేదాన్ని.

ఇంటికిరాగానే 'ఏమేవ్! వచ్చింది నీచెల్లెలు జ్యోతిలక్ష్మి' అని పిల్చేవాడు పెళ్ళాన్నిబావ. నన్నుజ్యోతిలక్ష్మిఅన్నప్పుడల్లా మా అక్క బావలోకి సీరియస్‌గా చూసేస్తుంది. అక్క చూడకుండా బావ అదోలా చూసేవాడు నా గుండెల్లోకి. అంతటితో ఆగేవాడుకాడు. నేను బావకళ్ళలోకి చూస్తున్నప్పుడు బావ నాలంగాలోకి చూసేవాడు. ఒళ్ళంతా ఏదోలా అయిపోయేది సిగ్గుతో. చర్రునలేచి లోపలికిపోయేదాన్ని. 'ఇదేమిటో దీనిఒళ్ళు! పట్టుమని నాలుగు మెతుకులుకూడా వేసుకోదునోటో. పెళపెళ్ళాడుతూ ఒచ్చేస్తుందిఒళ్ళు!' అనేది మా అక్క. 'దిష్టి కొట్టకే పాడుదానా' అని మందలించేది అమ్మ!

మొత్తంమీద నాఒంట్లో ఏదో ఆకర్షణ వుందని నా కర్థమైంది. 'జ్యోతిలక్ష్మీ! పరీక్షలు బాగారాశావా!' అన్నారు లెక్చరర్ గారు పరీక్షలయాక! నిజానికి నాపేరు సుభద్ర. కాని అలాఅలా పిల్చిపిల్చి జ్యోతిలక్ష్మినిచేసి పారేశారు!

ఓ రోజున యింటికి వెళ్ళేప్పటికి అక్కా అమ్మా యిద్దరూ లేరు. పక్కవూళ్ళోవున్న పిన్నమ్మకి సీరియస్‌గా వుందని కబురొస్తే యిద్దరూ అర్జంటుగా వెళ్ళారట. సాయంత్రానికి తిరిగొచ్చేస్తామన్నారట. అలా వచ్చేస్తామని భయపెట్టకపోతే మాబావ నన్నేదో చేసేస్తాడని వాళ్ళ భయమట. ఇదీ బావే అన్నాడు నాలోకిచూస్తూ. ఏంచేస్తాడట బావ నన్ను! ఈ ప్రశ్న అడగడానికి భయంవేసింది. కాని 'ఏంచేస్తాడబ్బా' అన్న ఆలోచన రగిలింది. సరిగ్గా ఆమధ్య కాగడాశర్మ రాసినట్టే జరిగిందా వేళ నాకు.

ఒళ్ళంతా ఏదోగా వుంది. ఎందుకో గొంతు పీల అయిపోయింది. గోడకి బిగించిన రేడియో దగ్గర నిలబడి రేడియో ఆన్‌చేస్తున్నాను. అక్కడకాదు మంచి పాటలు యిక్కడ వస్తాయంటూ బావ దగ్గరకొచ్చాడు. నావెనుక నిలబడి నాకు తగిలేలా తను మీటర్ పెడుతున్నాడు. ఒళ్ళు మరింత వేడెక్కిపోయింది. బావ మరింత దగ్గరగా జరిగాడు. తప్పించుకోబోయాను గాని అంతలో బావ చేతులు ఎక్కడో వేసేశాడు. భయంగా వుందిగాని తప్పించుకో బుద్ధిపుట్టలేదు. రేడియోలో వస్తున్న పాటలమీదలేదు దృష్టి. నరాలు చెలరేగి పోతున్నాయి. మధ్య మధ్యలో నన్ను ఒదిలేసి బావ వీధిగుమ్మంలోకి పోయొస్తున్నాడు ఏమీ ఎరగనివాడిలా. అమ్మా అక్కా వచ్చేస్తారని భయం! వీధి తలుపు వేసెయ్యడానికివీలులేదు. నేనింట్లో వుండగా అలాచేస్తే అది మరింత అనుమానానికి కారణం అన్నాడు కాలుకాలిన పిల్లిలా గుమ్మంలోకీ నాదగ్గరకూ తిరుగుతూ. మూర్ఛ రోగిలా కొంకర్లు తిరిగిపోతోంది నాఒళ్ళు బావ దగ్గరగావచ్చి కాస్త కాస్త ఏదేదో చేసిపోతుంటే.ఏదోదారుణం జరిగిపోతోంది అనిపించింది మధ్యలో ఒక క్షణంలో. వున్నట్టుండి తప్పించుకుని వీధి అరుగుమీదకు వెళ్ళి కూర్చున్నాను. బావ బతిమాలాడు. కాని మళ్ళీ లోపలకు పోలేదు.

ఏడయింది.ఎనిమిదయింది.పదయింది. లాస్ట్ బస్‌కూడా వచ్చేసుంటుంది. కాని అమ్మా అక్కారాలేదు. 'ఇంక యీరోజుకి రారు'అన్నాడు బావ. "అన్నం పెట్టు"అని పిల్చాడు. తప్పదు! భోజనంచేశాడు. నేనూ చేశాను. మళ్ళీ నాదగ్గరకు రాలేదు బావ. పదకొండు అయింది. 'ఇంక పడుకో' అన్నాడు నిర్భయంగా నిశ్చింతగా వీధి తలుపు మూస్తూ. అక్కా అమ్మా రాలేదంటే ఏదో ఆనందం కలిగింది. అంతకంటె భయంవేసింది. నా గదిలో పడుకున్నాను. తలుపుమూసి పడుకుందామనుకున్నాను. మూసేశాను. కాని మళ్ళీ తెరిచాను. పడుకున్నాను. అనుకున్నంతా అయింది. అటుతిరిగి పడుకున్న నాకు ఒళ్ళు ఝల్లుమంది రెండుచేతులు మీద పడి ఆక్రమించుకునేసరికి. "భయపడకు జ్యోతిలక్ష్మీ! ఏంచెయ్యనులే!" అంటూనే పూర్తిగా ఆక్రమించేసుకున్నాడు. ఇవి జ్యోతిలక్ష్మివిలావుంటాయనీ అవి జ్యోతిలక్ష్మివిలావుంటాయనీ ఒక్కొక్కభాగాన్నే తడిమేస్తున్నాడు. ఇంక నిగ్రహించుకోలేకపోయాను. ఏమైపోతోందో తెలియడంలేదు. ఈ లోకానికి ఎంతదూరంగా వెళ్ళిపోతున్నానో తెలియదు.

ఆ జ్యోతిలక్ష్మి అన్నపేరూ నాలో అంతర్గతంగా గూడుకట్టుకున్నసినిమాతార కావాలన్న కోరికలూ నేనే కావాలనుకున్న బావా అన్నీకలిపి వెరపి మద్రాసుకు చేరాం. బావ తన ఉద్యోగానికి సెలవు పెట్టాడు. అక్కశాపనార్థాలు మూటకట్టుకుని అమ్మకూడా మద్రాసుకుచేరింది. ఎదిగిన పిల్లని ఇంట్లో ఒంటరిగా ఒదలడం తనదేతప్పని మొత్తుకుంది!

బావ ఓ స్నేహితుడిసాయంతో ఓ ఆఫీసుకు తీసుకెళ్ళాడునన్ను ఝూం మని దుస్తులువేసి. 'పైకొస్తుంది. 'జ్యోతిలక్ష్మిలావుంది' అన్నాడు నిర్మాత. డాన్సు నేర్చుకో' అన్నాడు దర్శకుడు బావలాగే బరువులతో కుదురుగా కూర్చున్న నా లంగాలోకీ పైటలోకీ కళ్ళు దూర్చేసి.

డాన్సు నేర్చుకునేదాన్ని. ఆ నిర్మాత ఒక సోలోడాన్సు యిచ్చాడు 'దీనితో పైకొచ్చేస్తావం'టూ. మరికొన్ని ఆఫీసులు తిరిగాము. కొందరు ప్రామిస్‌చేశారు. సోలోడాన్సు యిచ్చిన నిర్మాత ఓ రాత్రి రిహార్సిల్‌కని బండి పంపించాడు. బావ ఏం గ్రహించాడో ఏమో నేనుకూడా రావడం బాగుండదు. నువ్వు వెళ్ళిరా' అన్నాడు. ఓ అరగంట రిహార్సిలయిన తర్వాత అందరూ వెళ్ళిపోయాక నిర్మాత టెర్రస్‌మీది కొట్టాయిలోకి పిల్చాడు. గ్లాసు అందించాడు. నాకు వద్దన్నాను. బలవంతంగా తాగించాడు. తర్వాత వూహించినంతా అలాగే జరిగింది. చెదిరిపోయిన శిరోజాలతో మండిపోతున్న చెక్కిళ్ళతో బండిలోంచి దిగి యింట్లో పడ్డాను. అంతా విని 'తప్పదు అంతేమరి' అన్నాడు కాస్త విచారంగా!

నేను చేసిన డాన్సు సెన్సారువాళ్ళు కత్తిరించేశారట. దేవుడు వరమిచ్చినా పూజారి శపించాడు! విచారమూ సిగ్గూ దుఃఖమూ అలవాటయిపోయాయి. ఆర్థికంగా నలిగిపోయాం. మరొకాయన 'పైకి తెస్తానని' బావనుంచి వేరుచేసి వేరే యింట్లోకి మార్చుకున్నాడు. బావా అక్కా సుఖంగానే వున్నారక్కడ. 'మీ అమ్మను కూడా పంపించెయ్' అన్నాడు ఆ పెద్దమనిషి వారంరోజులు పోయాక.

అమ్మతో మా వూరు వెళ్ళలేను గనుక బ్రతికినా చచ్చినా మద్రాసే దిక్కయింది నాకు. ఆ పెద్దమనిషి డబ్బిచ్చేవాడు అవసరానికి తగ్గట్టు. మధ్యలో 'దివాలా' తీశాడు. నన్ను గాలికొదిలేశాడు. చివరికి మిగిలేది చిప్పే అని వూరికే రాలేదు సామెత. తాత్కాలికోద్రేకాలకూ అర్థరహితమైన ఆశలకూ పోయి నాలా చిప్ప పట్టుకుని బ్రతుకుతున్నవాళ్ళెందరో వున్నారు మద్రాసులో. 'వందిస్తే వచ్చేదానికి వేషమెందుకురా' అన్నాడు ఓ నిర్మాత ప్రొడక్షన్ వ్యక్తితో, నేను వెళ్ళిపోతుంటే నావెనక!

ఫిలిం పోలిటిక్స్‌కు ఫౌండర్ అక్కినేని
పరస్పర పతనాలు కోరుకునే పోలిటిక్స్
జరిగినకథ నడుస్తున్న చరిత్ర వివరాలు
ఎవర్ని ఎవరూ గెలవలేరు: ఇది నిజం



రక్షించింది! అంతటితో ఒదిలింది! లేకపోతే తెరముందు కూర్చున్నవాళ్ళ ముఖాల కేపి రుద్దేది! కొంతవరకూ ఎత్తితే కొందరి కందం! అంతా ఎత్తినా మరికొందరు అసహ్యంగా కనిపించరు. జయమాలిని యింతకంటె పైకెత్తకుండా వుండడమే ప్రశస్తం! విజయమాధవివారి 'ఆత్మీయుడు'లో చూడవచ్చు యీ విశ్వరూపం!

అవి యివి

రాజకీయ రంగంలాగే సినిమారంగం కూడా తొలినుంచీ ఒక రాజకీయ విషవలయంగా మారింది. యదార్థానికి తెలుగు ఫిలిం పరిశ్రమలో రాజకీయాలన్నవి అక్కినేని రాకతో ఆరంభమై రామారావు పోటీతో ముందడుగువేశాయి.

అక్కినేని రాకకు ముందు సి. హెచ్. నారాయణరావు నాగయ్య వగైరాలు నాయకులు. చిన్నప్ప త్యాగరాజ భాగవతారు వగైరాలు దాదాపు తమిళ సమకాలికులు. వాళ్ళకు ముందుకూడా సినిమాలూ నటులూ వున్నారేగాని వాళ్ళకొక అస్తిత్వమనేదీ వ్యక్తిత్వమనేదీ ఏర్పడలేదు ప్రజల్లో.

అక్కినేనికి ముందుకాలంలో రాజకీయాలూ పన్నాగాలూ పథకాలూ లేవు. బాగా నటించడం దుబ్బరంగా సంపాదించుకోవడం హాయిగా "వెరైటీ"లు అనుభవించడం అప్పటి వాళ్ళకి అలవాటు. నాగయ్యా సంపాదించిందంతా దాచుకుని వుంటే మద్రాసులోని ఒక త్యాగరాయనగర్ కొనగలిగి వుండేవాడు. ఆమాట ఆయనే అనేవాడు తరచు. ఈరోజుల్లో చిత్రానికి రెండు లక్షలు పుచ్చుకుంటున్నాం అవి విర్రవీగుతున్నారు మన హీరోలు. ఆ రోజుల్లో చిత్రానికి లక్ష పుచ్చుకునేవాడు త్యాగరాజ భాగవతార్. అంటే యిప్పటి విలువ 20 లక్షలు!

ఆ రోజుల్లో రాజకీయాలైతే లేవుగాని వ్యసనాలూ వాటికి చెందిన పోటీలూ, విశృంఖలంగా వుండేవి. రుక్మిణికోసం నారాయణరావూ దర్శకుడు వై. వి. రావూ పబ్లిక్‌గానే వీధులకెక్కారు. కాంచనమాలకీ వాసన్‌కీ, వాసన్‌కీ వసుంధరకీ మాలతికీ కె.వి. రెడ్డికీ మధ్య రకరకాలుగా వినబడేవి వార్తలు. ఇద్దరుమగాళ్ళా ఒకతైతే ఆడది నాశనమయేది. ఆడది ఏఒకడితోనో పోతే రెండోమగాడు దిగులుపడి బెంగతో కృశించి పాడైపోయేవాడు. ఇలా సుఖలాలసతకు చెందిన పోటీలు తప్పితే మరోరాజకీయానికి అవకాశం వుండేదికాదు.

ఆతరానికీఅక్కినేనితరానికీలక్ష్మమ్మలతో ప్రారంభమైంది రాజకీయపుపోటీ. అక్కినేని నటించిన 'శ్రీలక్ష్మమ్మకథ' మాస్ పిక్చరైతే, నారాయణరావు నటించిన 'లక్ష్మమ్మకథ' కళాఖండమనిపించుకుంది. అపోటీతర్వాత నారాయణరావు మరికనిపించలేదు. అక్కినేని పథకాలేకాక నారాయణరావు స్వయంకృతాపరాధం కూడా తోడ్పడింది అందుకు. యీ "స్వయంకృతాపరాధ" మన్నది తన 'వ్యక్తిత్వానికి' కిట్టనివాళ్ళు పెట్టిన మారుపేరంటారు యిప్పటికీ నారాయణరావు. నారాయణరావు పతనకాలంలో ఘంటసాలబలరామయ్య డి. ఎల్. నారాయణ భానుమతి రామకృష్ణ వగైరాలు అక్కినేనికి పెద్దఅండగా నిలబడ్డారు మంచిమంచి చిత్రాలుతీస్తూఆయన్ను మహానటుడుగా తీర్చిదిద్దుతూ. 'నాకుతొలినుంచీ బ్రాహ్మణులే శ్రీరామరక్షగా నిలబడ్డారు' అంటూ వుంటారు యిప్పటికీ అక్కినేని. అప్పటి హజంలోవున్న ఒక కులం తమకులంకాని కుర్రాణ్ణి అంతగా ఎంకరేంజ్ చేసిందంటే అది ఆ కులం ఘనతకాదు. అక్కినేని ప్రతిభ!

ఇప్పటికీ అక్కినేని జీవితంలో 'చరిత్రలు' గా మిగిలిపోయిన చిత్రాలు ఆ 'బ్రాహ్మణులు' నిర్మించిన చిత్రాలే. దేవదాసు బాటసారి విప్రనారాయణ మూగమనసులు వగైరా ఎన్నో నిలబడ్డాయి నేటికీ ఉదాహరణలుగా. చిత్రమేమిటంటే యీసంస్థల్లో ఏ సంస్థా చెప్పుకోదగ్గదిగా నిలబడలేదు నేడు!

తర్వాత అక్కినేనికి 'యిది నాది'అన్న వర్గం ఏర్పడింది. ఆవర్గాన్ని 'తనదిగా' బాగా ఉపయోగించుకుని ఉపయోగపడ్డాడు.

షావుకారుతో వెలుగులోకి వచ్చిన రామారావు పాతాళభైరవినాటికి పెనుభూతంలా కనిపించారు అక్కినేనికి. ఒక పోటీని నిర్మూలించానన్న ఆనందం సమకూడిన నాటికి మరోదారుణమైన పోటీ ఏర్పడింది. రామారావు విజృంభించిన సమయానికి అంతకుముందు పదిపన్నెండు సంస్థలతో మాత్రమే కుదురుగా కూర్చున్న పరిశ్రమ పాతిక ముప్ఫయ్ సంస్థలను పెంచుకుంది. బి.ఎ.ఎస్. యిద్దర్నీ వేసి పల్లెటూరిపిల్ల తీస్తే అది సంచలనాన్ని సృష్టించి కూర్చుంది బాక్సాఫీసుదగ్గర. ఆ తర్వాత పరివర్తన గుండమ్మకథ కృష్ణార్జున యుద్ధం ఎన్నో వచ్చాయి యిద్దరూ నటించినవి. ఇద్దరూ నటించిన చిత్రాల్లో రామారావుదే పైచెయ్యి అయింది. భూకైలాస్‌తో బాహాటంగా వీధిని పడ్డారు. ససేమీ కలిసి నటించేది లేదన్నాడు అక్కినేని. ఎవరిబలం ఎంత అన్న స్థితికి చేరింది సందర్భం!

పోటీ పసిగట్టిన వెంటనే అక్కినేని 'కేవలం తనవి'గా కొన్ని పంపిణీ వ్యవస్థలను ఆక్రమించుకున్నాడు. వాటిలో తనూ తన భార్యా వగైరాలు పార్ట్‌నర్సు. ఈ నటుడు వుంటేనే ఆపంపిణీ వ్యవస్థ నిర్మాతల చిత్రాల్ని తీసుకుంటుంది. ఆ వ్యవస్థ ద్వారా విడుదల ఆయితేనే ఆ నిర్మాతకు నాగేశ్వరరావు నటిస్తాడు. కాగా ఆ పంపిణీ వ్యవస్థద్వారా చిత్రాన్ని విడుదల చేసుకోగోరిన నిర్మాత అక్కినేని అడిగినంతరేటు యివ్వాలి. ఒక్కదెబ్బకు రెండు పిట్టలు. పంపిణీవ్యవస్థ తనది గనుక ఆ వ్యవస్థ తనచిత్రాన్ని బాగా 'రన్' చేస్తుంది. తద్వారా మంచి పేరొస్తుంది. అడిగినంత డబ్బూ నిర్మాత ఎలాగూ యిస్తూనే వున్నాడు. రామారావు చిత్రాల్నికూడా కొన్నిటిని యీపంపిణీ వ్యవస్థలు విడుదల చేశాయి. కాని అక్కినేని చిత్రాల్లా తనచిత్రాలను నడిపించడం లేదన్నది తేలిపోయింది రామారావుకు.. వెంటనే అవ్యవస్థలకు గుడ్‌బై కొట్టేసి తనబలగాన్ని సమీకరించుకుని తనపంపిణీ వ్యవస్థల్ని ఏర్పరుచుకున్నారు. ఇద్దరిరేట్లూ పెరిగాయి. బలమైన పంపిణీ వ్యవస్థల కారణంగా పరిశ్రమ వటవృక్షంలా నలుదిశలా అల్లుకుంది. పెరిగి పెద్దదైంది.

అభిమాన సంఘాలు ఏర్పడ్డాయి. అభిమాన సంఘాల లక్ష్యాలు ప్రతిద్వంద్విని పడగొట్టి తనను అధికుణ్నిగా నిరూపించడమేగా తీర్చిదిద్దుకున్నారు హీరోలు. పోస్టర్ల మీద పేడముద్దలు తెరమీద రాళ్లురప్పలు అన్నీ సవ్యంగా వృద్ధిలోకి వచ్చేశాయి.

మధ్యలో అక్కినేని వజ్రోత్సవం జరుపుకున్నాడు. 'నా అభివృద్ధికి మీరే కారణమం'టూ తన నిర్మాతలకు దండలు వేసి షీల్డులు యిచ్చాడు. 'ఈ కుర్రాడు విశ్వాస పాత్రుడు' అన్నారు సదరు నిర్మాతలు! మరి ఏకుర్రాడు విశ్వాస ఘాతుకుడైనట్టు?

"నాలో వున్నవి చాలా చక్కని మంచి ఆశయాలు"అని చెప్పుకుందుకు ఆదుర్తితో కలిసి 'సుడిగుండాలు' తీశాడు అక్కినేని. 'నా జీవిత ధ్యేయం యింక యిలాటి చిత్రాలే' అన్నాడు. 'ఇలాటి ఉత్తమ చిత్రాలు నేనెప్పుడో తీసి పారేశాను' అన్నాడు పలుసార్లు రామారావు 'పిచ్చి పుల్లయ్య'ను ముందుకు తెస్తూ! సుడిగుండాలు దెబ్బతిని 'దసరాబుల్లోడు' విజయభేరీ మ్రోగించేసరికి "ఉత్తమచిత్రాలు వెర్రివాళ్ళు తీస్తారు" అన్నాడు జనాన్ని నవ్విస్తూ!

కేంద్ర ప్రభుత్వం దృష్టిలోనూ రాష్ట్ర ప్రభుత్వం దృష్టిలోనూ మద్రాసులో తమిళ హీరోలకున్న ప్రాముఖ్యత తెలుగు హీరోలకు వుండేది కాదు. ప్రభుత్వాల ఇన్వి

(తరువాయి 12 వ పేజీలో)



ఆలాటి పిల్లని పెళ్ళాడగలిగినవాడిదే అదృష్టం. అలాటిపిల్లా ఆపిల్లకి ఆలాటి ఓ తల్లీ వున్నప్పుడే అల్లుడన్నవాడి జీవితం 'ఉప్మా పెసరట్టు' కాంబినేషన్‌లా కలకల్లాడుతుంది. పడుచుతనంతో బోరుకొట్టినప్పుడు పెద్దవాళ్ళ మెత్తమెత్తటి వెడలైన ఒడి ఆదుకుంటూ వుంటుంది. 'చల్ మోహనరంగ'లో షావుకారుజానకి దీప మోహన్‌బాబు !

భరాటాలు

క్రెయిమ్ చిత్రాల బూం! కృష్ణరోజులివి

చక్రం ఓ చుట్టు తిరిగింది. మళ్ళీ క్రెయిమ్ చిత్రాల యుగం వచ్చేసింది. ఇప్పుడు తయారౌతున్న చిత్రాల్లో నాలుగింట మూడువంతులు క్రెయిమ్ చిత్రాలే. దొంగలకు దొంగ మనుషుల్లో దొంగలు పరిశ్రమలో తిరిగి యీ పరిణామాన్ని తెచ్చిపెట్టాయి. అవి సూపర్ హిట్స్ కాకపోయినా మొదటి నాలుగైదు వారాల్లోనూ డబ్భయ్ రోజులకు రావలసిన వసూళ్ళను ఒలకబోస్తున్నాయి.

అనేక సెంటిమెంటల్ చిత్రాల్లో కూడా కృష్ణ తనవర్తు ప్రూ చేసుకున్నా క్రెయిమ్ చిత్రాలనగానే అతడే ముందుగా మనస్సులోకి వచ్చేస్తాడు. కాగా యిది తిరిగి కృష్ణ యుగం అంటే అతిశయోక్తి కాదు. ప్రస్తుతం సొంత చిత్రాలు (పద్మాలయ) రెండు తయారౌతున్నాయి. 'పట్నవాసం'లో సెంటిమెంటు గుబాళింపు వున్నా యిది క్రెయిమ్ కోవకు చెందిందే. డిశంబర్లో ప్రారంభం కానున్న చిత్రం 'దొంగల దోపిడీ' పేర్లోనే వుంది గదా 'దొంగల కథ?' 'దొంగల దోపిడీ'లో కృష్ణ శ్రీప్రియ ఒక జంట. మురళీమోహన్ ప్రభ ఒకజంట. సత్యనారాయణ కాంచన మరో జంట. రాజుబాబు రమాప్రభ ఇంకోజంట. శ్రీధర్ రమణమూర్తి వగైరా వున్నారు. ఇది సినిమా స్కోప్. అందునా గుర్రాల కథ. యీకథ వంద సంవత్సరాల క్రితం జరిగిందంటారు చివరికి నిర్మాతలు. ఇవి కృష్ణ సొంత చిత్రాలు అన్నాం పైన. కాని పట్నవాసం పద్మాలయది. దొంగల దోపిడి పద్మావతిది. ఈ సంస్థ సూర్యనారాయణ బాబుది. అంటే కృష్ణ బావమరిదిది! ఇవిగాక సారథీస్టూడియోస్ చిత్రంలోనూ లక్ష్మీనారాయణ ఎంటర్ ప్రైజెస్‌లోనూ శ్రీకాంత్, రాజేశ్వరి చిత్ర, త్రిమూర్తి అమృతా వగైరా మరికొన్ని సంస్థల్లోనూ కృష్ణ నటిస్తున్నాడు ప్రస్తుతం. దాదాపు అన్నీ క్రెయిమ్ చిత్రాలే!

వస్తున్నారు తూటారాణులూ కొరడారాణులూ

కృష్ణనటించిన రెండు మూడు క్రెయిమ్‌చిత్రాలు వరుసగా పేలేసరికి ఆ సువాసన పరిశ్రమ అంతా అలముకుంది. శ్రీడి.వి.ఎస్. రాజుగారు కూడా విశ్వనాథ్ దర్శకత్వంలో యాక్షన్ చిత్రం తీస్తున్నారంటేనే వూహించుకోవచ్చు పరిశ్రమ ఎంతగా క్రెయిమ్‌లో పడిపోయిందో. కృష్ణ జరాసంధలూ వెంకటేశ్వర మహిమలూ తీస్తున్న వాళ్ళు కూడా అడపా తడపా కనిపిస్తున్నా మొత్తంమీద రానున్న సంవత్సరమంతా ప్రేక్షకులు దడదళ్ళాడిపోయే సౌష్టవాలమధ్యా రణగొణ ధ్వనుల మధ్యా మునిగిపోక తప్పదు. క్రెయిమ్ చిత్రాలు మూలబడిపోయినసమయంలో సెంటిమెంట్సుకు పనికిరాక వెనకబడిపోయిన అనేకానేకమంది ఆడామగా తారలకు తిరిగి యివి పండగరోజులు. కొంతమంది హీరోయిన్లు చీరల్లోకని పించరింక. రానున్న సంవత్సరమంతా, జీన్సూ బనీన్లూ పిస్తల్సు తూటాలబెల్టుల్లోనే కనిపిస్తారు. శ్రీప్రియ 'పనిపిల్ల'గా ఎంతపేరుతెచ్చుకుందో (చిలకమ్మచెప్పిందిలో) దొంగలదోపిడీలో తూటాలరాణిగా అంతపేరూతెచ్చుకుంటుంది. ఓ చిత్రంలో మంజుల రౌడీ రాణి అయితే మరోచిత్రంలో శుభ కొరడారాణి! ఓ చిత్రం పేలితే మరో అరడజను చిత్రాలొచ్చేస్తాయి అలాగే. చివరికి వీళ్ళలో విజయలలితలుగా మాత్రమే మిగిలిపోయేదెంతమంది? మళ్ళీసెంటిమెంట్సువస్తే అందులో కూడా రాణించడానికి మిగిలేదెంత మంది అన్నప్రశ్న వుండనేవుంటుంది!

కన్నీళ్ళ తారలకు గడ్డురోజులు!

బాడీబిల్డర్సుకూ స్టంటుమనుషులకూ వెస్ట్రన్‌మ్యూజిక్‌లో ఓహో అనిపించుకున్న సత్యాలకూ మంచిరోజులు. కె. ఎస్. ఆర్. దాసు నలిగిపోయాడు రెండుమూడు సంవత్సరాలుగా క్రెయిమ్ చిత్రాల్లేక. ఇప్పుడు కొత్తచిత్రం వస్తోందంటే తీరికలేదని చెప్పేస్తున్నాడు! మల్లికార్జునరావు సవ్యసాచి. అప్పుడూ (సెంటిమెంటు చిత్రాల్లో) వెలిగాడు. యిప్పుడూ వెలుగుతున్నాడు. బొత్తిగా 'కళ్ళనీళ్ళ' తో బ్రతకడానికి అలవాటుపడ్డవాళ్ళకి మాత్రమే (నటీ నటులు) యివిగడ్డురోజులు!

రామకృష్ణ ఎందుకు వెనకబడ్డట్టు?

ఓరోజున ఒకచోట రామకృష్ణ (హీరో) గురించి ప్రస్తావన వచ్చింది. ఏడాది క్రితం అంత బిజీ అయిన ఆ నటుడికి వున్నట్టుండి చిత్రాలు తగ్గాయి. వెతికితే రెండోమూడో కనిపిస్తున్నాయి. అందులో ఒకటి కృష్ణ జరాసంధ. మరొకటి రత్తమ్మ కథట. ఎందుకీ పరిస్థితి వచ్చింది?

రామకృష్ణకు వరుసగా చిత్రాలు వచ్చి మీదపడ్డాయేగాని టేలంటు 'ఇంప్రూవ్' చేసుకోలేకపోయాడు. దాదాపు అతడిమీద వడ్డ పాత్రలు కూడా పెద్దగా అతడికి ఉపకరించినవికావు. కథలు నడవడానికి ఉపయోగపడ్డవి మాత్రమే. ఒక దశ వచ్చినప్పుడు దాన్ని జాగ్రత్తగా పదిలంగా కాపాడుకోలేకపోయాడు నిర్మాతలు చూపిస్తున్నడిమాండ్‌ను టేలంటుకి జమకట్టుకున్నాడు. ఏపాత్ర ఒప్పుకోవచ్చు ఏపాత్ర ఒప్పుకోకూడదు అన్న విచక్షణ చూపకుండా డబ్బుకోసమూ మార్కెట్ మరింతగా చూపడం కోసమూ వచ్చిన ప్రతిచిత్రాన్నీ ఒప్పేసుకున్నాడు. కనీసం కొన్నిటిలో అయినా తన కృషిని ప్రదర్శించలేకపోయాడు. కాలంమారి కథలుమారి మరి నలుగురు హీరోలు తెరమీదకు వచ్చేప్పటికి తనువెనక్కి నడవకతప్పలేదు. ఇవి రామకృష్ణమీద ఆరోపణలు. అభియోగాలుకావు. కారణం తనుపాడవాలని ఉద్దేశపూర్వకంగా అతడుచేసిన పనులు కావుగనుక!

ఈ ఆరోపణల సంగతీ టేలంట్ సంగతీ ఎలావున్నా అసలు కారణం ఒకటి వుంది, కొత్తవాళ్ళు ముందుకు రావడానికీ అతడు వెనుకబడడానికీ.

అర్హతకుమించి రేటుపెంచేశాడు ఆ రోజుల్లో. శోభన్‌కూ కృష్ణకూ ఒకఅర్హత వుంది. అంటే అంతకు ముందు బుజూ చేసుకున్నారు. అనేకచిత్రాలు అంతకుముందు హిట్టయిన హిస్టరీవుంది. కాగా వాళ్ళ రేటు పెంచుకోవడానికి అర్థం వుంది. రామకృష్ణకు ఆయిద్దరూ అందుబాటులోలేని నిర్మాతలు వచ్చే అవకాశం మాత్రమే వుంది. ఆ యిద్దరూ దొరకనప్పుడు నేనేనా తక్కువ అనుకున్నాడు. కాగా ముప్ఫయ్‌దాటి అరవైయ్యో డభ్భయ్యో అడగడం మొదలు పెట్టాడు. అరవై రామకృష్ణ కిచ్చే బదులు యింకోపదిలక్షై యిచ్చి ఏ కృష్ణనో వేసుకోవచ్చునుగా అన్న భావరగిలింది నిర్మాతల్లో. అంత ఇచ్చుకోలేని నిర్మాతలకు పదికీ పాతికకూ దొరికే కొత్తహీరోలు కళ్ళముందు కనబడ్డారు. రామకృష్ణ మార్కెట్ రెండింటికీ చెడ్డ రేవడిగా తయారైంది. తన చిత్రాలుకూడా కొన్ని వందరోజులు నడిచేంతవరకూ రామకృష్ణ రేటు పెంచకూడదు. బలానికీ వాపుకీ తేడా వుంది. పరిశ్రమలో తనపట్ల పెరిగిన వాపును చూపి బలం అనుకున్నాడు. రేటు పెంచకుండా పాతిక, ముప్ఫయ్‌లో వుండగలిగితే రామకృష్ణ కొత్త వాళ్ళకంటే తక్కువవాడేమీకాదు అన్న భరోసావుండేది కొంతమంది నిర్మాతలకైనా. ఇకముందైనా రామకృష్ణ జాగ్రత్త పడాలి. అదే ఒరవడిలో పోతున్న మరి కొందరు నటీనటులకుకూడా యిదే మా సలహా.

అందరూ లక్షపదివేలు యివ్వగలరా? యిస్తారా?

కృష్ణంరాజు బౌరా అనిపించుకుంటున్నాడు యీనాడు నటుడుగా. అమరదీపంతో తారస్థాయికి ఎదిగాడు కాని చిత్ర మేమిటంటే ప్రస్తుతం ఆయనకూ చిత్రాలు లేవు! సొంత చిత్రాల్ని (కృష్ణవేణి కన్నప్ప అమరదీపం) చక్కగా నిర్మించాడు. కాని రేటు పెంచడానికి సమయం రాకుండానే రేటు బాగా పెంచేశాడు. ప్రముఖ హీరోలతో సమవుజ్జీయే అయినా ఆ భావాన్నీ అంతస్తునూ "తనుగా ప్రదర్శించడానికి" తలబడ్డాడు. ఇది అతడికంటె ముందున్నామనుకునే వాళ్ళకి కాస్త బాధగానే వుంటుందిమరి. నిర్మాతలకు డబ్బుంటే మరీడబ్బడిగే హీరోలవైపు పోతున్నారు. డబ్బు లేకపోతే మరీ కొత్త హీరోలతో తోచింది యిచ్చి పనిచేయించుకుంటున్నారు. 'వయామీడియా' అన్న ధోరణికి పోవడంలేదు. కాగా ప్రముఖ హీరోలతో సమానంగా రేటు అడిగే కృష్ణంరాజు పరిస్థితి కాస్త యిరుకులో పడింది. వాతావరణాన్నీ పరిశ్రమలోని పలుపురు పోతున్న పంథానూ అంచనా వేసుకుంటూ నడుచుకోవాలిగాని తనకూ పెద్ద అంతస్తువుందని తను అనుకోకూడదు. ఇతర్లు యివ్వాలి ఆగుర్తింపు. కృష్ణంరాజు నేడు అటు శోభన్ కృష్ణలకూ యిటు మురళీమోహన్‌కూ మధ్యగామాత్రమే ఎదిగాడు మార్కెట్ దృష్టి ప్రకారం. ఇది ఆయన గుర్తిస్తే పది చిత్రాలుంటాయెప్పుడూ!

సతీ సావిత్రి నిర్మాతకు ఆపాత్రకు (సత్యవంతుడు) మరోహీరో ఒప్పుకోని కారణంగా కృష్ణంరాజుకు "లక్ష పది" ఇచ్చాడు. అందరికీ అంత అవసరం ఏముంది?!



ఎంతసేపీ నలుపుడు ఇంకా రెడీకాలేదా అన్నట్టిచ్చింది మాధవి పోజు. నరసింహరాజు రెడీకాగలిగితే వందసార్లయినా ఎగరేసి పట్టుకునే చొరవా హుషారూ కోరికా స్పష్టంగా కనిపిస్తున్నాయామెలో! తీసుమాస్తే కడుపుబొప్పిగావుంది రేపొస్తానని చెప్పి చక్కాపోయేలావుందతగాని ధోరణి. 'ప్రయాణంలో పదనిసలు' లో ఒక దృశ్యం!



ఓ షావుకారు గారికి సంతానం లేదని బాధపడుతుంటే వుండబట్టలేక సానుభూతితో 'కొట్లోగుమాస్తాని మార్చమ'ని సలహా యిచ్చాడు కాగడా శర్మలాటి ఓ స్నేహితుడు. శోభన్‌బాబునుచూస్తే కొత్తగుమాస్తాలాగే వున్నాడు. ఏదెక్కడుందో కాస్త విప్పి నాలుగుచూపిస్తేతప్ప చొరవగా డ్యూటీ చెయ్యలేడుమరి. కాగా పైకి తీసుకువెడుతున్నట్టుంది.'మల్లెపువ్వు'లో చూద్దాం!

కాంచన: జమున

కాంచనను ఒక చిత్రంలోకి అడిగితే 'ఇంతకు తక్కువ చెయ్యను' అంది. అందరికీ అలాగే చెప్పింది. శుభలూ ప్రవలూ ప్రభలూ వచ్చేశారు ఆతర్వాత. 'ఇంతకు తక్కువ చెయ్యను' అన్న సంస్థలకే అందులో నగానికి సిద్ధపడుతోందిప్పుడు. ఇది తెలివైన లక్షణం. దీపముండగానే యిల్లు చక్కబెట్టుకోవాలిగాని చీకట్లో తారట్లాడితే ఏం దొరుకుతుంది? ఇచ్చేది అటూయిటూగా పుచ్చుకుందుకు సిద్ధపడుతోంది గనుకనే నాలుగు చిత్రాలు వచ్చాయి యిప్పుడు. జమునకీ వచ్చాయి యీతెలివి తేటలిప్పుడు. ఇంక ఎన్నాళ్ళు నటిస్తుంది గనుక, ఒక సంవత్సరం మీద మరో సంవత్సరం మీదపడిపోతుంటే! కనుకనే పది చిత్రాల్లో పని చేసేసి పదియాభైలైనా దక్కించుకోవాలనుకుంది!

అన్నీ డమ్మీ పాత్రలేనా?

మురళీమోహన్ బాగాముందడుగు వేస్తున్నాడు. టేలంటువుంది. మంచి ముఖంవుంది. ఎక్స్‌ప్రెషన్ యీజీగా యివ్వగలడు. డిమాండ్ వుందిగదా అన్న అహంకారంతక్కువ. సాదా నిర్మాతల ఆర్థికవసతులకుఅనుగుణంగా వ్యవహరించి నాలుగుచిత్రాలుదిక్కించుకునే నేర్పువుంది. రాగాపోగా రాను రాను మరీ డమ్మీపాత్రల్లో కనిపించేస్తున్నాడీమధ్య. ఇది అర్థం చేసుకోకపోతే త్వరలోనే మార్కెట్ చెదిరిపోతుంది. నిర్మాతల ఆర్థికవసతులకు అనుగుణంగా వ్యవహరించడం తెలివైన లక్షణమేగాని మరీతనకు పేరుతేని చచ్చుపాత్రల్ని మాత్రం ఒప్పుకోకూడదు. హీరోయిజం కనబడనిహీరో పాత్రలు శుద్ధవ్యర్థం!

ఎవరిది తప్పు

ఒకదీపం వెలిగిందిలో జమునపోగొట్టుకున్నపాత్రను శుభ అనన్యంగా నటించి మార్కెట్ పెంచుకుంది. నష్టమేదైనావుంటే జమునకుమాత్రమే! అలాగే పద్మావతీవారి 'మనుషులుచేసిన దొంగలు' లో జమున తనకువచ్చిన పాత్రను సంగీతకు ధారపోసింది 'డిమాంట్' గురించిమాట్లాడి! ఇప్పుడు సంగీతకు వరసగా నాలుగైదు చిత్రాలు వచ్చేశాయి. ఒక ఆర్టిస్టు హుజం ప్రదర్శిస్తే మరో ఆర్టిస్టు పక్కనే బాగుపడిపోతుంది పెద్దగీతపక్కన అంతకంటె పెద్దగీతగీసినట్టుగా! మగతారల విషయంకూడాయింతే. వాపును బలం అనుకుని బోల్తాలుకొడుతున్నారు. తేలితే మళ్ళీ ఎప్పుడో పైకితేలతారు. లేదా అలాఅలా 'అబ్లీవియన్' లోకిపోతారు. ఆరోజుల్లో ముందుకురాలేకపోయిన రమణమూర్తికి యీనాడు సిరిసిరిమువ్వ తర్వాత తీరుబడిలేదు. మహానటుడంటోందిపరిశ్రమ. ఆనాడుకాదా? అవును! కాని ఏమయాడప్పుడు? ఎవరిదితప్పు?!

సర్వీసునుబట్టి పరిధి కాస్త పెద్దదౌతుంది!

కొత్తగా వేషాలకోసం తిరిగే సుందరాంగులు కోకొల్లలుగా వున్నారు మద్రాసులో. ఓలంగా ఓణీ, పక్కనో అమ్మా ఏ బస్‌స్టాండ్‌లో కనిపించినా తెలివైనవాడు చటుక్కున గుర్తించేస్తాడు ఆపిల్ల 'సినిమా ఛాన్సు' కోసం తిరుగుతోందని! మరో అర్థగంటకు ఆతల్లి అదే బస్‌స్టాండులో ఒంటరిగా దిగితే వెంటనే చెప్పెయ్యొచ్చు ఆ లంగాకు ఎక్కడో ఛాన్సు తగిలిందని!

ఇలా నానా యాతనా పడగా పడగా ఎక్కడో ఏమహానుభావుడో యిస్తాడు ఒకమంచి వేషం. అది కాస్త రాణిస్తుంది. మరో నలుగురొస్తారు ఎందుకూ పనికిరాని మరోనాలుగు చిన్న వేషాలు చేత్తో పట్టుకుని. ముసిసిపోయి ఒప్పేసుకుంటుంది వచ్చినవన్నీ. నిర్మాతలు కథ చెప్పేటప్పుడు వేషాలు పెద్దవిగానే వుంటాయి. చిత్రంచూసేప్పుడు మాత్రమే కనబడదు ఆ వేషం! అబో దిబో మంటారు ఏదో ఎంతో పోగొట్టుకున్నట్టు! నిజానికి ఏదీపోలేదు, అది అక్కడే వుండివుంటుంది. రాగా పోగా కాస్త పరిధి పెరిగివుంటుంది!

ఏవో రెండు మంచివేషాలు ఓమాదిరివి వేసెయ్యగానే పెద్దహీరోయిన్‌తో

(తరువాయి 11వ పేజీలో)

సిసింద్రీలు



ఎదిగినకొద్దీ మెత్తబడడం ఎత్తుల జన్మహక్కు. ఎత్తులు పల్చబడి పాకడం ప్రారంభించినకొద్దీ పొట్టకు వస్తుంది పొగరు. నువ్వా నేనా అంటూ అదికూడా పెరగడం మొదలైతే నిర్మాతలు పిళ్ళతోడక తప్పదాతర్వాత అమ్మవేషాలూ అక్కవేషాలూ యిచ్చి! 'చల్‌మోహనరంగ'లో తేల్చుకోవచ్చు ప్రేక్షకులు ఆ ఎత్తులు బాగుంటాయా యీ పొట్ట బాగుంటుందా అన్న అంశాన్ని !

వారంరోజుల క్రితం బొంబాయి నుంచి వచ్చారు యిద్దరు 'ప్రముఖ' నిర్మాతలు. హిందీలో సినిమా 'తీస్తున్నారు' వీళ్ళు. ఒకాయన పేరు అహ్మద్‌ఖాన్. వశీర్‌ఖాన్ 'కజిన'ట. మరొకాయన జి. పి. సిప్పి. జి. పి. సిప్పికి మేనల్లుడు!'

ఇద్దరు 'తెలుగు పిల్లల్ని' సెలక్టు చేసుకుందుకు వచ్చారు వీళ్ళు. సవేరా హోటల్లో మకాం చేశారు.

సెలక్షన్ సవేరాలోనే జరిగింది. పదిమందిని 'పరీక్షించి' యిద్దరందగత్తెల్ని ఎన్నుకున్నారు. ఆర్టిస్టుతో ఒక్కఎస్కార్టు మాత్రమే రావాలన్నారు బొంబాయికి. కారణం ఆ హిందీ చిత్రం 'బడ్జట్' చిత్రం గనుక. ఒప్పందాలయిపోయాయి. రాత్రంతా నలుగురికీ సుఖంగానే గడిచిపోయింది. తెల్లారి చూసుకుంటే ఆర్టిస్టులకు రెండు కాళీ బ్రాందీ బుడ్లు తప్ప నిర్మాతలు కనబడలేదు. మెడలోనూ చేతులకీ వుండవలసినవి కూడా మిస్సయాయి!

'మోసపోయామే .... భా .... అంది బావురుమంటూ ఉ !

* * *

జర్నలిస్టు ఓ నిర్మాత ఆఫీసులోకి చనువుగా జొరబడ్డాడు. హాలులో ఎవరూ లేరు. పరివారం కనబడలేదు. సాయంత్రం ఆరు అవుతోంది. ఆశ్చర్యపోయి జర్నలిష్టు ఆఫీసురూములోకి తొంగిచూశాడు. నిర్మాతకుర్చీపక్కనున్న సోఫాలో పత్రిక తిరగేస్తోంది ఓ పదిహేనేళ్ళపిల్ల. ఎవరన్నట్టు చూసింది తనకాగది బాగా తెలుసన్నట్టు!

'సుబ్బారావుగారెక్కడ?' అడిగాడు జర్నలిష్టు. ఏంచెప్పాలో తెలియక ఆపిల్ల తలవంచుకుంది పత్రికలోకి. ఎక్కడో మాటలు వినబడుతున్నాయి. సరాసరి దొడ్డివైపుకు వెళ్ళాడుజర్నలిష్టు. అక్కడ కాంపౌండులో రెండుకుర్చీలూ ఓ టీపాయీ వేసుకుని తీరిగ్గా మందుకొడుతున్నారు సుబ్బారావూ ఓసంధ్యారమణీ. ఆవిడెవరో జర్నలిష్టుకు తెలియదు. 'సారీ!' అన్నాడు ఇన్‌కన్వీనియన్సుకు చిహ్నంగా.

సుబ్బారావుచెప్పాడు. "ఈవిడ వీళ్ళ అమ్మాయికి వేషంకోసం వచ్చింది. ఆ అమ్మాయి ఆఫీసుగదిలోవుంది. నేను యీవిడకు వేషంఫిక్సుచేశాను.ఆఅమ్మాయి వేషాలకు పనికొస్తుందో లేదో నువ్వొళ్ళి టెస్టుచేసుకుని ఎక్కడైనా రికమెండ్‌చెయ్యి" అంటూ పక్కనున్న మరో హాఫ్ బాటిల్‌తీసి జర్నలిస్టు చేతిలో పెట్టాడు.

'ఆ వేషానికి తల్లికంటె కూతురే బాగుంటుంది'అన్నాడు ఉదయం వెళ్ళిపోతూ జర్నలిష్టు. పిల్లేవేసింది ఓతల్లి వేషం!

* * *

'కాల్‌షీట్లు ఎడ్జస్టు చెయ్యలేక చచ్చిపోతున్నాను.....'అంది ఓప్రముఖ పర్ణశాల!

'నేను నీకంటె కుక్కచావు చస్తున్నాను! వేషమిస్తానన్న యిద్దరికి ఒకే కాల్‌షీట్ ఎడ్జస్టు చెయ్యలేక. ప్రావీణ్యత వున్నా ఓటమిని కక్కిపారేసుకుంది చోటా తార !

* * *

'నిజంచెప్పు, నిన్న నువ్వు నాతో హోటల్లో వున్నట్టు జర్నలిష్టుకు చెప్పావా లేదా?'—నిగ్గదీశాడు తారను డిస్ట్రిబ్యూటరు ఉడ్‌లాండ్స్ నుంచి ఫోన్‌చేసి.

'నేనెందుకు చెబుతాను ?' అడిగింది తార దీనంగా.

'మరి మన రూములో మనకు నీళ్ళు రాక యిబ్బంది పడ్డామని అతగాడి కెలా తెలిసింది?'

మొత్తుకుంది తనకేమీ తెలియదని తార.

'ఏమండీ, నేనోరోజున ఉడ్‌లాండ్స్ లో వున్నాను. అక్కడ నారూములో నీళ్లు రాలేదని మీకెలా తెలుసు ?' — అడిగింది, ఒకరోజు ఆతార జర్నలిస్టును !

'పిచ్చి లల్లీ! నువ్వున్న పక్కరూములోనే నేనున్నాను ఆరాత్రి. నాకురాని నీళ్ళు నీకెలా వస్తాయి చెప్పు ?!'

ఎందుకడిగానా అన్నంత చిన్నబుచ్చుకుందామె ఆ పింపుల్ పాయింటుకు !

* * *

గుమ్మిడికాయంత తలకు గుడ్డ ఒకటి అడ్డంవేసుకుని గుట్టుగా చక్కాపోతున్నాడో నటుడు ఓ కొంపలోంచి. పోతున్నవాణ్ని చూసి 'నమస్కారం'అన్నాడు జర్నలిస్టు. ఆ పెద్దమనిషి అలా వెళ్ళగానే యిలా వచ్చి ఆగిందోకారు ఆ యింటిముందు. పెద్ద నిర్మాత! 'ఏమిటిక్కడున్నారు?'— అడిగాడు జర్నలిష్టును.' 'ఫలానానటుడితో మాట్లాడుతూ వెంచున్నాను' అన్నాడు జర్నలిషు. 'ఏడీ ఆనటుడు?'—అడిగాడు నిర్మాత.

'యీకొంపలోంచే బయటకొచ్చాడు. యిలా వెళ్ళిపోయాడు'

'పోనియ్' అన్నాడు డ్రైవర్ని సీరియస్‌గా! వెళ్ళిపోయాడు!

మర్నాడు ఆనిర్మాత చిత్రంలో ఫిక్సయిన వేషం పోయిందా నటుడికి. అంతే కాదు, అయిదారు చిత్రాలకు దర్శకత్వం వహిస్తున్న ఆ నిర్మాత దర్శకుడి చిత్రాల్లో వేషాలన్నీ కూడా పోయాయి !

* * *

'నేను పుట్టడం నా తల్లిదండ్రుల అదృష్టం' అన్నాడు ఓరాజు !

'నేను పుట్టడం నా యింటిల్లిపాదికీ అదృష్టం' అంది కలకల్లాడుతూ తార !

* * *

'నీ మీద వ్యభిచారంకేసు పెట్టారట ?'

'అవును'

'ఎందుకు చేశావా పాడుపని?'

'నేను చెయ్యలేదు'

'మరి?'

'చెయ్యమన్నాడు ఆఫీసరు. చెయ్యనన్నాను. వెంటనే కేసు పెట్టాడు?'


'ఏమైంది కేసు ?'

'కొట్టేశారు'

'ఎందుకని?'

'చెయ్యడానికి ఒప్పుకున్నాను గనుక!'





అతడికి నేనుకావాలి. నాకుబాగా తెలుసు కాని బాధ్యతలు స్వీకరించలేదు. అదినిజం!

స్పెషల్ న్యూస్

నిజం చెబుతున్నానిప్పుడు.

నేనెవరో మీకు తెలుసు. నా కథను బట్టి నన్ను గుర్తించగలరు.

నేనంటే తనకెంతో 'యాది' అన్నాడు అతగాడు. నాతో నటించడమే తన జీవితానికో సంతృప్తి అన్నాడు.

ఒక చిత్రంలో వచ్చింది ఆ అవకాశం.

ఎందుకో అతణ్ణిచూస్తే నాకూ ఓ 'యాది' కలిగింది. అంతకుముందు కొంతమంది హీరోలతో నాకున్న అనుబంధాలు పత్రికల కెక్కినవే. వాటన్నిటినీ నేను ఖండించలేదు. ఇతడితో అనుబంధాన్ని మాత్రం పదేపదే ఖండించాను. కారణం అతడు శాశ్వతంగా నాకు కావాలనుకోవడమే. అనవసరంగా రచ్చకెక్కితే ఏదో రోజున విడిపోక తప్పని పరిస్థితులు ఏర్పడవచ్చు. అది నా భయం!

తొలి రాత్రి తనువెల్లా విలువ విలువనా ఆక్రమించుకున్నాడు. ఎంతో ఆరాధన అతడిలో వుందన్నది ఆ'తొలి అనుభవం' మారి పోసింది నాకు. అతడికంటె అన్నిటా నేను ఉన్నతురాల్ని. అతడికంటె గొప్ప పేరుంది. అందగత్తెల్లో ప్రథమగణ్యగా అఖండమైన పేరుంది. ఈ ఇన్‌ఫీరియారిటీ అతడిలో ఏ క్షణంలోనూ తొంగి చూడరాదనుకున్నాను. నాలోవున్న అహాన్ని ప్రేమగా మార్చుకున్నాను. అంతకుముందు అన్నీ తెలుసుగాని ఒకర్ని ప్రేమించడం తెలియలేదు నాకు. ప్రేమ అన్నది జన్మాంతర సుకృతం. అందులోవున్నమాధుర్యం శారీరక సుఖం కన్న గొప్పది.

పత్రికలు ఏవేవో రాసేవి. అందులో దాదాపు అన్నీ నిజాలే. కాని శుద్ధ అబద్ధాలని చెప్పేదాన్ని. అతడుకూడా అలాగే అనేవాడు. మా అనుబంధాన్ని గురించి ఎవరికీ అనుమానంలేదు. అందరికీ ఖచ్చితంగా తెలుసు. కాని విసిగివిసిగి, విషయం ఎంతకాలానికీ ఒప్పుకోకపోయేసరికి ఎవరికి వాళ్ళు వదిలేశారు!

క్రమంగా పెంపొందిపోయిన ప్రేమ కారణంగా నా చిత్రాలు తగ్గాయి. చిత్రాలు లేనందువల్ల యిబ్బంది లేదునాకు. కావలసినంత వుంది రెండు తరాలకు సరిపడ్డా!

ప్రేమలకు ఫలితం కడుపొస్తుందని తెలుసు. ఇదివరకు మూడు నాలుగుసార్లొచ్చింది. నేను వుంచుకోలేదు. ఈ సారి అలా అనిపించలేదు. కాని ఏంచెయ్యను! అల్లరై పోతాను చెప్పుకుంటే!

పుట్టిన బిడ్డను మరో 'వరసతో' పిల్చుకోవలసి వచ్చింది. బిడ్డకు తండ్రిగా బయట పడదల్చుకోలేదన్నాడతడు! అదీ మా ప్రేమ!

ఇప్పుడూ వుంది అనుబంధం. కాని యీ అనుబంధంలో మిగిలింది ప్రేమ కాదు. వదులుకోలేని అదోరకం నాలో పెరిగిన ఆప్యాయత. ఆత్మీయత. అయినా ఫర్వాలేదు డబ్బూ అంతస్తూ వున్నాయి గనుక. తండ్రి ఫలానా అని చెప్పుకోలేదే గాని నాబిడ్డకేం కొరత?!

అనుభవించడంవరకే మగాడు ముందుకు వస్తాడుగాని ఫలితాలకూ బాధ్యతలకూ సిద్ధపడడు. ఇది కథల్లో చదివాను. అవి 'కథలు' మాత్రమే అనుకున్నాను.


నా జీవితంలో నిజమైంది!


విచారించడం లేదుగాని—ఏదో తీరని గాయం వేధిస్తూనేవుంది సర్వదా!

బ్రహ్మాండంగా కట్టుకున్న బంగళా అమ్మేస్తున్నాను పన్నెండులక్షలకి. నాడబ్బు కాజేయడానికే అతడు నన్నంటి పెట్టుకుని వున్నాడన్న అపవాదు 'అతడికి' వుంది. అదిఅబద్ధం. అంతయిల్లు నాకెందుకనుకున్నాను, అమ్మేసుకుంటున్నాను.

'అతడికి' నేనుకావాలి. నాకుబాగా తెలుసు. అంతటితో తృప్తిపడుతున్నాను. అంతేచాలు!

నేనెవరో మీకు తెలుసు! కాని మరచిపోండి!





భరాటాలం

(9వ పేజీ తరువాయి)

సమానంగా తనూ ఓ నవారు కుర్చీ తెచ్చుకుంటుంది. అది మోసేందుకు ఓ పిల్లను తెచ్చుకుంటుంది. మంచి నీళ్ళో మజ్జిగో అందివ్వడానికి అమ్మను తెచ్చుకుంటుంది. అమ్మనోరు వూరుకోదు!

'మా అమ్మాయికి యం. జి.ఆర్. తో నాలుగుచిత్రాలు వచ్చాయి. హీరోయిను వేషాలు. కాల్‌షీట్లకు గొడవగా వుంది' అనిచెప్పేసుకుంటుందిగొప్పలు. ఇదివిన్న తెలుగు నిర్మాతలకు భయం ప్రారంభమౌతుంది. యం. జి. ఆర్.తో చిత్రాలొచ్చిన ఏ ఆడదీ తెలుగునిర్మాతల్ని ఏనాడూ కేర్ చెయ్యలేదు! ఆ తర్వాత యీపిల్లకు తెలుగులో చిత్రాలుండవు. యం. జి. ఆర్. బుక్‌చేశాడనిచెప్పిన కబుర్లన్నీ అబద్ధాలు. గొప్పలకుపోయిఅబద్ధాలుకూసి వున్నబ్రతుకు చెడగొట్టుకుంది ఓ వర్ధమాన తారయీమధ్య!!

హీరోయిన్ల పిర్రలూ హీరోల మర్దనాలూ

అడవిరాముడుతో ఎన్.టి.ఆర్. కు ఏర్పడ్డ అఖండమైన మార్కెట్టును చాణక్య చంద్రగుప్త మాయిద్దరికథ యమగోల వరసగా దెబ్బతీశాయి. ఏరియాలు కొనుక్కుందుకు ఒకరికొకరు పోటీపడి లక్షలు చేత్తో పట్టుకుని ముందుకు దూకేవాళ్ళంతా వెనకబడ్డారు. అడవిరాముడు ఎందుకు హిట్టయిందన్న పెద్ద ప్రశ్న ఒకటి యిప్పటికీ పరిశ్రమలోనూ పబ్లిక్‌లోనూ వినబడుతూనే వుంది. అది పెద్దప్రశ్న అయితే యివి ఎందుకు దెబ్బతిన్నాయన్నది కూడా ప్రశ్నే గదా మరి! అప్పటికీ యీచిత్రాల నిర్మాతలు రామారావుచేత మంజుల పిర్రలూ జయప్రద పిర్రలూ మహా మర్దనా చేయించేశారే! కాగా సెక్స్ లోపంలేదు. ఫైట్లున్నాయే! కాగా ఫైట్ల లోపం కాదు. కథలున్నాయే? అడవిరాముడికు తక్కువ కథలా యివి? కావు—కావు....కావు! మరి ?

సంవత్సరానికి మూడు కాలాల్లాగ నిర్మాతలకూ నటీనటులకూ కూడా వుంటాయి రకరకాల సీజన్లు. ఒక్కొక్క సీజన్లో ఎక్కడ చూసినా కడుపొచ్చిన ఆడవాళ్ళే కనబడతారు. మర్రో సీజన్లో అమ్మమ్మలు కూడా అప్సరసల్లా కనిపిస్తారు. అంతా సీజన్ల మహిమ. కాని ఆయనేమో పిక్చరు హిట్టయితే ఆలాభం తన ఎకౌంటులో వేసేసుకుంటాడు. కాకపోతే ఆపుస్తకం మూసేస్తాడు!

శ్రీధర్ కెరియర్

శ్రీధర్ బ్రహ్మాండమైన నటుడు. హీరోగానూ కేరక్టర్‌యాక్టర్‌గానూకూడా బుజూ చేసుకున్నాడు కొన్ని చిత్రాల్లో. కాని తనతోనటించిన రంగనాథ్‌కొచ్చినమార్కెట్ కూడా శ్రీధర్‌కు రావడంలేదు. రంగనాథ్ చిన్నవాడూకాదు, శ్రీధర్ పెద్దవాడూ కాదు. తరంమారిందిలోకూడా శ్రీధర్ చక్కగా నటించాడు. కాని మార్కెట్ ఎందుకు రావడంలేదు?—ఒక్కటే కారణం. శ్రీధర్‌పాత్రలు చూస్తుంటే చూపిన పాత్రలే చూస్తున్నామా అనిపిస్తోంది. పాత్రలూ కథలూ అన్నీ ఒకలాగే వుంటున్నాయి. కథకూ కథకూ పాత్రకూ పాత్రకూ మధ్య వెరైటీ కనబడ్డంలేదు. రైతుబిడ్డ కార్మికుడు మధ్యతరగతి కుటుంబీకుడు యివే అతడికి వస్తున్న పాత్రలు. జాగ్రత్త పడాలి శ్రీధర్!

మాటా-మంతీ

ఎలావుంది పరిస్థితి అని ప్రశ్నించాను కొత్తపిల్ల నళినిశ్రీని.

మూడు పిక్చర్లలో మంచి వేషాలొచ్చాయి అంది సంతృప్తిగా కలకలా నవ్వుతూ.

వెరీగుడ్! ఇంకేం! రేపు పెద్దతారవై పోతావ్ అన్నాను అభినందనగా.

ఏం తారో ఏమిటో! ఛస్తున్నాను! అన్నీ సమస్యలే అంది కాస్తచిరాకు తెచ్చుకుని.

వేషాలిచ్చినవాళ్ళు ఇంటికొస్తామంటారట. పరాయిమగాళ్ళు వచ్చిపోయే పక్షంలో కొంపఅద్దెకివ్వబోమని ముందే షరతుపెట్టారట యింటివాళ్ళు! పోనీ ఫ్యూచర్ ముఖ్యమని వాళ్ళు పిల్చిన హోటల్సుకు పోదామంటే పోలీసుల భయమట!

ఇదొకపెద్దసమస్య!

* * *

అక్కడో వేషం దొరికింది. యిక్కడో వేషం యిస్తామన్నారు. కాని అవసరాలకి పదిరూపాయలిచ్చేనాధుడు దొరకడంలేదని బాధపడింది శ్యామలారాణి. వేషంకోసం తప్పుచేస్తే అదివేరుగాని డబ్బుకోసం పాడుపని చెయ్యడం సుతరామూ యిష్టంలేదటామెకు. అసలే మొట్టమొదట ఒక 'గేంగ్' చేతుల్లోపడి వాళ్ళనుంచి తప్పించుకుని బయటపడేందుకు చచ్చినంత పనయిందట! చెయ్యకచెయ్యక ఓ మంచి వేషంకోసం మోజుపడి ఓతప్పు చేస్తే నెలతిరిగేప్పటికి వచ్చికూర్చుందట పాడుకడుపు. ఓ డాక్టరు దగ్గరకు వెడితే నాదావృత్తికాదు, నేనుతియ్యను పొమ్మందట. మరో డాక్టరు కటాక్షించినా 'రాంగ్ ఆపరేషన్' కారణంగా పదిహేనురోజులు మంచంమీదే పడుకోవలసి వచ్చిందట. ఈలోగా మోజుపడ్డవేషం ఆగనందట! 'నీకోసం పదిమంది కాంబినేషన్‌తోకూడిన షూటింగ్ మానుకుంటానా' అన్నాట్ట ఆ నిర్మాత తప్పు తనది కాదన్నట్టు!

* * *


వేషం మాత్రమేకాదు పెళ్ళాడతానని కూడా ప్రోమిస్‌చేశాడు ఒక బ్రహ్మచారి నిర్మాత. కొంపలేని తనకూ తనవాళ్ళకీ తన ఆఫీసులో పోర్షన్ కాళీచేసియిచ్చాడు కూడా. పదిమందికీ తెలిసేలా కార్లో షికార్లు తిప్పాడు. అవసరం ముంచుకొచ్చిందనీ ఆనక తనకు వస్తుందనీ చెప్పి ఉంగరంతోసహా సర్వస్వం తాకట్టు పెట్టించాడు. చివరికోరోజున వేషంలేదు సరిగదా ఆఫీసు కాళీచేసి తమను బజార్లో ఒదిలేసి, స్కూలుకి వెళ్ళొస్తున్న పెద్దమనిషైన చెల్లెల్ని పట్టుకుని పారిపోయాడు! ఎక్కడుంటున్నారో వాళ్ళ అడ్రస్ చెప్పమని ప్రాధేయపడుతోంది ఆశీలవతి కనిపించినవాళ్ళందరి దగ్గరా !

* * *

మద్రాసులో అద్దెకోయిల్లు దొరకడం అన్నది క్షీర సాగర మధనమంతపని. కొంతమంది పెళ్ళయినవాళ్ళకి యివ్వరు. కొంతమంది పెళ్ళికానివాళ్ళకి యివ్వరు. కొంతమంది బ్రాహ్మణేతరులకివ్వరు. మరీ కొంతమంది గవర్నమెంటు ఉద్యోగం సద్యోగం లేనివాళ్ళకివ్వరు. ఈ పరిస్థితుల్లో సినిమావాసన వున్నవాళ్ళ సమస్య చెప్పాలా? ఆ వాసనవున్న కుటుంబానికి పొరపాటున యిల్లిచ్చినా అద్దె రెట్టింపు అడుగుతారు. డిపాజిట్ రెండువేలనుంచి అయిదువేలు! చివరికో బ్రోకరు ఓచోట చూపిస్తాడు ఓ పోర్షను. మర్నాడు ఆ బ్రోకరు డాఫరు అవతారంతో వస్తాడు. అప్పటికి అర్ధమౌతుంది వర్ధమాన తారకు తను ప్రవేశించిన వాతావరణమంతా అలాటి కుటుంబాలతోనే నిండినదని! తనతట తను బయటకు పోదామనుకుంటే డిపాజిట్ డబ్బు తిరిగి యివ్వడు. అక్కడే వుండాలంటే ఆ 'గేంగ్' రౌడీజాన్ని సహించాలి. వచ్చింది ఒకందుకు. జరిగింది మరొకవిధంగా. నాలుగు రోజుల తర్వాత ఆకొంపలమీద పోలీసుల రైడ్! కోర్టులో జుర్మానా! అనుకోకుండా ప్రసిద్ధికెక్కిపోయిందిపాపం ప్రోస్టిట్యూట్ అని!

* * *

ఓ పెద్ద నిర్మాతకు ఓ కొత్త పిల్లను రికమెండ్ చేశాడు ఒక జర్నలిష్టు. పిల్ల బాగుందని వేషం ఫిక్స్ చేశాడు నిర్మాత. రేపు షూటింగ్. చెప్పిరమ్మని మనిషిని పంపించాడు నిర్మాత. 'ఈ ఇల్లు కాళీచేసి వెళ్ళిపోయింది' అన్నారు యింటివాళ్ళు. మొత్తంమీద కొత్తఅడ్రస్ పట్టుకున్నాడు ప్రొడక్షన్ మనిషి. ఫలానారోడ్డు, యింటి నంబరు ఫలానా అని. తీరా వెతికితే ఆ రోడ్డులో ఆ నెంబరున్న యిల్లు లేదు. 'ఈ కొత్త సరుకుతో యిదే వచ్చిన యిబ్బంది' అని విసుక్కుని నిర్మాత వెన్నిరాడై నిర్మల్ని పిల్చి అప్పటికప్పుడు ఆ వేషం ఆమెకిచ్చేశాడు. పెద్ద కంపెనీ మొదటిఛాన్సు పోయిందని గోలపెట్టిందా తర్వాత కొత్తపిల్ల. 'ఎందుకలా చేశావ్?' ప్రశ్నించాడు జర్నలిష్టు. 'సడన్‌గా పోలీసులు రైడ్ చేశారు నా యింటిమీద. ఇంటివాళ్ళు తక్షణం కాళీచెయ్యమన్నారు' అంది. 'మరి కొత్త అడ్రస్ ఎందుకు చెప్పలేదు?' అని ప్రశ్నిస్తే 'ఏం చెప్పను? ఆ తర్వాత మరో రైడ్ కారణంగా ఓ రోజు స్టేషన్‌లోనూ రెండోరోజు కోర్టులోనూ వుండిపోయాను'—కళ్ళ నీళ్ళు జల్లున కారాయి!



అవీ ఇవీ

(7 వ పేజీ తరువాయి)

చాన్సులు కూడా కరువయాయి రాను రాను. దేవదాసు తర్వాత కొన్ని చిత్రాలతో తమిళ దేశంలోకూడా ఒకవెలుగువెలిగిన అక్కినేనిని వెనక్కు పొమ్మన్నారు తమిళులు తమ హీరోలు ముందుకురాగానే. ఇదికలత పెట్టేసింది అక్కినేనిని. ఒకవైపు సాటి తెలుగుహీరోతోకలత. మరోవైపు తమిళనాడులో తలవంపు. వ్యక్తిత్వం అస్తిత్వం క్రమంగా చచ్చిపోతున్నాయని పసికట్టాడు అక్కినేని!

బాగా ఆలోచించాడు. ప్లేటుమార్చాడు. తన అస్తిత్వంకోసమూ వ్యక్తిత్వం కోసమూ హైదరాబాద్‌కు మూటాముల్లె సర్దాడు. దానికి 'తెలుగుదేశంలో తెలుగు పరిశ్రమ' అన్నకవచాన్ని తొడిగాడు. తను తెలుగుదేశంలోవుంటే తనకుదగ్గర్లో మరోపోటీవుండదు. ఆయననుకున్నట్టే ఆంధ్రప్రభుత్వం నెత్తినపెట్టుకుంది. ఈ 'దేశభక్తి'కి ప్రజలు నివాళులు ఎత్తారు. విద్యార్ధులు 'దేశభక్తుణ్ణి' ఘనాతిఘనంగా వూరేగించారు.

వెంటనే పరుగెత్తుకెళ్ళాడు పేకేటి రామారావుదగ్గరకు. "అతడు దేశభక్తుడు. నువ్వుస్వార్ధపరుడివి. అతడు తెలుగుల అనుంగు బిడ్డ. నువ్వునీకోసమే బ్రతుకుతున్న కుక్షింభరుడివి. లే—నడుంకట్టు—లేకపోతే అతడికి పాదపూజలూ నీకు పేడముద్దలూ తప్పవు" అంటూ ఓ ఉపన్యాసం యిచ్చేశాడు. మతిపోయింది రామారావుకు. తన పతనానికి అక్కినేని ఎంతపధకం వేశాడు అని నెవ్వెరబోయాడు. ధిక్కారమున్ సైతునా అని లేచాడు. పళ్ళు పటపటా కొరికాడు పదిమందిని వేసుకుని విజయా గార్డెన్స్‌లో ఆంధ్ర ముఖ్యమంత్రికి మెమోరాండం సమర్పిస్తూ. 'తెలుగు తమిళ విభేదాల్ని సృష్టిస్తూ మద్రాసులో తెలుగుల మనుగడకు ముప్పుతెస్తున్న ఆ నిప్పురవ్వను 'ఏరి పారెయ్యాల'న్నాడు మెమోరాండంలో! అక్కినేనికి సమస్య మళ్ళీ మొదటికి వచ్చింది. కాని యీ సమయంలోనే త్రొక్కెయ్యాలనుకున్నాడు రామారావుని. పధకాలు వేశాడుగాని పారలేదు. ప్రభుత్వం ఇద్దర్నీ సమీకరించడానికి యత్నిస్తోంది.

ఈసమయంలోనే వచ్చిపడింది ఆంధ్రోద్యమం కృష్ణ అదృష్టానికి నిదర్శనంగా. పెద్ద హీరో లిద్దర్నీ 'వాజమ్మల్ని' చేసి పారేసి రంగంలోకి దూకేశాడు కృష్ణ. తమకన్న బుర్రున్న రాజకీయవేత్త మరొకడువచ్చాడని అప్పటిక్కాని తెలియలేదు పెద్దహీరోలకి ! స్థంభించి పోయారు ! అతణ్ని ఖండించడానికి వీల్లేదు. దేశభక్తుడు కాదనడానికి వీల్లేదు. తమపరువు కాపాడుకోవాలి. తారల సంఘం కృష్ణమీద యాక్షన్ తీసుకుందుకు భయపడింది. శ్రీ నాగిరెడ్డి కృష్ణకి వత్తాసి. ప్రకటనలమీద ప్రకటనలు. మరింత పరువు పోతోందనుకున్నారు యిద్దరు ప్రముఖులూ !

అంతే !

ఇప్పుడు మనపరస్పర వ్యత్యాసాలూ వైరుధ్యాలూ కట్టిపెట్టాలి. ఇద్దరం ఒకటై ఉప్పెనగామీదకురుకుతున్న మూడోపార్టీని అరికట్టాలి అనుకున్నారు. చెయ్యీచెయ్యీ కలుపుకున్నారు కృష్ణనూ శోభన్‌నూ పాతిపెట్టడానికి !


కృష్ణ శోభన్‌లు ఆయిద్దరికంటె మేధావులు. కనుకనే తట్టుకున్నారు. నిలబడ్డారు. పొగలూ సెగలూ యింకావున్నాయి. కాని ఎవర్ని ఎవరూ ఏమీ చెయ్యలేం అన్నది కూడా తేల్చుకున్నారు. ఎవరిపన్లు వాళ్ళు చేసుకుంటున్నారు 'కాలం కలిసొచ్చేంత వరకూ' !

ఈలోగా వీరివీరి వ్యత్యాసాల్లో ఎందరో నిర్మాతలు నాశనం అయారు. ఎందరో నటులు కృంగిపోయారు. దీనంతటికీ 'దేశసేవ' అని పేరు !

కిష్కింధ

గత పదిహేనురోజులుగా మద్రాసులో ధారాపాతంగా వర్షాలూ తర్వాత ఫాలో అయిన తుఫానూ కారణంగా దైనందిన ప్రజా జీవితం స్థంభించిపోయింది. విద్యుచ్ఛక్తి సరఫరా తరచుగా నిలిచిపోయేది. ప్రెస్సులూ బ్లాక్‌మేకింగ్ ప్రోసెస్‌లూ ఏవీ సక్రమంగా పనిచెయ్యలేదు. కాగా 25-10-77 సంచిక 'కిష్కింధ'ను ఎంత ప్రయత్నించినా వెలువర్చలేకపోయాము. ఏజంట్లూ పాఠకులూ సహృదయంతో అర్ధంచేసుకోగలరు. 10-11-77 కిష్కింధ 5వ తేదీని డిస్పాచ్ చేస్తున్నాము. పైకం పంపినవారికే కాపీలు పంపిస్తున్నాము.

—సర్క్యులేషన్ మేనేజర్



ఎడిటర్స్ మెయిల్

(4 వ పేజీ తరువాయి)

మూరనాథ్ భవిష్యత్తు?

తాగిచెడిపోతున్న మరోహీరోనిచూసి ఛీ ఛీ అనుకుని తను తగ్గించేశాడు! కాని అదినమ్మాలిగా పరిశ్రమ?

అరిగెలబాబి—నడిపూడి

జయసుధలోకంటె జయప్రదలో అందాలు మునలు కొడుతున్నాయి. కారణం?

మరీ లోపల్లోపలకు పోతున్నాయి. ఎక్కడ కనిపించాయిమీకు!

పి. రాజశేఖర్—రాజమండ్రి

మీజీవితంలో మరపురాని ఒక శృంగార సంఘటన తెలియజేయండి?

వలుపైనా సొగసుల్లో తక్కువకాని ఓ సినిమా సుందరాంగిని యింటికి రమ్మన్నాను ఓరాత్రి. మాటతీసెయ్యకుండా వచ్చేసిందికాని వస్తూవస్తూ ఎన్నడూ నేనుచూడని అక్కనుకూడా పట్టుకొచ్చింది. యీవిడెవరని అడిగాను అంతకంటె అందంగా ఏపుగా ఎదిగిన ఆ ఎర్రటి విగ్రహాన్ని కూర్చోబెట్టి విలువునా కళ్ళతో గాలించేస్తూ. 'పాడు చూపు మీరూ! మీకోసమే తెచ్చాను' అంది కిలకిల్లాడుతూ నల్లపిల్ల. 'యీ రోజు నేను మీకు పనికిరాను.అందుకని మీకోసం అక్కను తెచ్చాను. మందు కోసం నేనొచ్చాను" అంది మొహమాటంలేకుండా. తర్వాత ఏంజరిగుంటుందో ఎలాజరిగుంటుందో వూహించుకోండి మీరే!

విజయభాను ఒక్కతొడకు సరిపోదు జయమాలిని. కాని ప్రేక్షకులు జయమాలినిని మాత్రమే యింతగా అభిమానించడానికి కారణం?

విజయభాను మనవరకూ పిసినిగొట్టు. ఎక్కడ చూశారు మీరామె తొడ!

ఎస్. ఆర్. శర్మ—తిరుపతి

ఎప్పుడొస్తుందా అని ఆసక్తితో ఎదురు చూస్తాం కాగడా కొరకు. తీరావస్తే 20 నిమిషాల్లోనే చదవడం పూర్తయిపోతుంది. ఒకరూపాయి వేస్తనిపిస్తుంది. ఏంచెయ్యమంటారు?

ఏదైనా అంతే! ఐదొందలు పంపించి ఎప్పుడొస్తుందాఅని ఎదురుచూస్తూ కూర్చుంటే తీరావచ్చిన తర్వాత ఏకధాటిగా రెండుగంటలు "చదవ"గలరా చెప్పండి! పాడు సృష్టి—రుచిజాస్తీ తొందర్లోపూర్తి!

ఏ. ఫక్రుద్దీన్—నంద్యాల

యమగోలలో జయప్రదను చూసినప్పటి నుంచీ నామనస్సు మనస్సులోలేదు. ఏం చెయ్యమంటారు?

నంద్యాలమీద నాకెంతో నమ్మకం వుంది. అది పోగొట్టకండి!

వరహాలబండు—హైదరాబాద్

దీపకు సెక్సంటే తెలియదట?

సంపాదించుకోవడం తెలిసినంతగా సెక్సంటే తెలియదు చాలామంది సినిమా పాపలకు! నిజం!


ఈమధ్య ఒక పత్రికలో జయలక్ష్మి తనకు మరుజన్మలో మనిషిగా పుట్టాలని లేదనీ యీ మనుషులు సేవించే ఏజంతువుగా పుట్టినా సంతోషమేననీ అంది. జీవితం మీద ఎందుకంత విరక్తి ఆమెకు?

సునందిని చెప్పింది గనుకనా పదో అంతస్తు మీదనుంచి దూక్కముందు! జయలక్ష్మికంత విరక్తి కలగడానికి కారణం కనబడదు నాకు. కడుపక్కని ఎత్తుపల్లాలున్న సుందరాంగి!

శ్యాంబెనిగల్ దర్శకత్వం వహించిన "అనుగ్రహం" చిత్ర నిర్మాణం జరుగుతున్నప్పుడు శ్రీశ్రీ చైనా వెళ్ళిన సందర్భంగా ఆరుద్ర నిర్మాతల్ని కాకాపట్టి శ్రీశ్రీని తొలగింపజేసి తన అస్థానంలోకి దూరారని పత్రికల్లో వార్తలు. నిజం ఏమిటి?

ఆరుద్ర గడ్డంలో కొన్ని లక్షలున్నాయి వెంట్రుకలు. "అనుగ్రహం" కోసం ఆరాటపడవలసిన ఖర్మ లేదాయనకు!

యమగోలలో శృంగారం చరమస్థాయి నందుకుంది. జయమాలిని 'గుంటూరు పోయాను చిత్తూరుపోయాను వరంగల్లు పోయాను ఆటకని వచ్చేటి పోటుగాళ్ళను చూశాను' అనీ; జయప్రద రామారావుని 'పోటుగాడా' అనీ, ఇక రామారావు 'చిలక కొట్టుడు కొడితే' అనీ; ఓ సందర్భంలో రామారావు రావుగోపాలరావుతో 'మీ అమ్మాయి నన్ను కిందేసుకుని మీదేసుకుని ఏదేదో చేసుకుంది' అనీ అంటారు!



సెన్సారు చూస్తూ ఎందుకూరుకుంటున్నట్టు?

ఏం చెయ్యమంటారు? అందులోవి ప్రతిదైలాగూ యదార్థమే కదా! యదార్థాన్ని కట్ చేస్తే నాకు కిట్టదు! వుండాలి ఆమాత్రం తడీ వేడీ!

జయమాలినికి ఓ అవిటి చెల్లెలుందట. ఎన్ని లక్షలయినా ఖర్చుచేసి ఆమెకు పెళ్ళిచేస్తాను అంది ఒక పత్రికలో. మీరు చేసుకోకూడదూ—హాయిగా లక్షాధికారి కావచ్చు?

కాంతా కనకాలు తామరాకుమీద నీటి బొట్లు. లక్షలక్కర్లేదు. 'నా చెల్లెలికి జీవితాన్ని ప్రసాదించండి' అంటూ నాలుగు సినిమాడైలాగులు దొర్లిస్తూ కాళ్ళుపట్టుకుంటే తనకోసమైనా చేసేసుకుంటాను ఆపెళ్ళి. చెల్లెలు అవిటిదైతే ఏమిట్ట అక్క అంత అందగత్తె అయినప్పుడు!

ఎల్చూరి అంజయ్య—విజయవాడ

ఆడదానిజీవితం అరిటాకువంటిదిఅంటారు. మరి మగవాడిజీవితం?

అది పూర్వకాలంలో. ఈ కాలంలో ఆడదానిజీవితం బంగారపు అరిటాకు. చిత్తగ్గొట్టినా చిరగదు. కరగబెట్టి రకరకాల 'వెరైటీ'లు సృష్టించుకోగల గాలిమీరు. అంతే!

పెద్దిరెడ్డి గణేశ్‌బాబు—హైదరాబాద్

పదిమంది అందగత్తెల మధ్య బొమ్మ కుక్కగా పుట్టాలని వుందట మురళీ మోహన్‌కు వచ్చేజన్మలో. కామెంట్ ప్లీజ్?

నేనూ అదే అనుకునేవాణ్ణి ఒకప్పుడు జమున చంకలో కులికే ప్రతికుక్కనూ చూసినప్పుడు!

యమగోలలో రామారావు ముష్టియుద్ధం చేసినట్టుతెగబాదేస్తాడు జయప్రదను.శృంగారంలో అదొకరకమా?

సున్నితంగా శృంగారంచేసే రోజులు పోయాయి. ఎక్కడఎంత బాదగలిగితే అంతగా ఆనందిస్తోందీనాటి ఆడది! దేవదాసు మళ్ళీగనక పుట్టివస్తే యీ కాలపు చంద్రముఖులూ పార్వతులూ అతగాణ్ణి ఆకుక్కదగ్గరే ఒదిలేసి చక్కాపోతారు అక్కడే అలాగే చావమని!

ప్రేమకు మీనిర్వచనం ఏమిటి? ప్రేమకూ కామానికీ సంబంధం వుండదని చాలా మంది రచయిత్రుల అభిప్రాయం. ఏమంటారు మీరు?

ఇదివరకే చెప్పాను. ప్రేమ అన్నది ఆకర్షణలోంచి పుడుతుంది. ఆకర్షణ అన్నది ఒకవిధంగా వాంఛకు మారుపేరు. కాగా ప్రేమ వాంఛనుంచి (కామం) మాత్రమే పుట్టుకొస్తుంది. ఆ వాంఛ కలకాలం నిలబడేదీ దానికోసం ఎంతకైనా తెగించేదీ అయినప్పుడే దాన్ని ప్రేమగా చెబుతూవుంటాం. తెలుగురచయిత్రుల ప్రేమలూ కామాలూ గతకాలపు వూహాగానాలు! పాపం అలా ఒదిలెయ్యండి వాళ్ళని రాసిందే రాసుకుంటూ!

ఇతరుల సొంత 'ప్రోపర్టీ' దోచుకోవడం అన్యాయంకాదా?

రంభ ఊర్వశి ఎవరి ప్రోపర్టీ? అందరూ వాడుకోలేదూ హాయిగా! ఏం కరిగిపోయిందట చెదిరిపోయిందట వాళ్ళకి! ఈ 'ప్రోపర్టీ' సిద్ధాంతం యీ కాలపు కట్టుబాటు. అంతే. కాలాన్ని మనమే మార్చుకుని కొత్తసిద్ధాంతాల్ని రూపొందించగలంకూడా అవసరమైనప్పుడు!

పదహారేళ్ళ కుర్రాణ్ణి చూసికూడా నలభై ఏళ్ళ ఆడది పైట సర్దుకుంటుంది. చిత్రంగా లేదూ?

ఏమిటి చిత్రం! కరివేపాకుచెటు చెట్టయానా ఒకటే మొక్కయానా ఒకటే! గుబాళింపు ఘుమున దూరికూర్చుంటుంది "తలపులు"న్న ఆడదానిపైట చెరగులోకి!

పేరకం హరిగోపాలరావు—విజయవాడ

మొదటిరాత్రి పెళ్ళికూతురుకి తెల్లచీర ఎందుకు కడతారు?

అదినిజంగా ఆపిల్లకు తొలి రాత్రి అయితే మర్నాటికి మరకలు మిగుల్తాయి ఎఱ్ఱఎఱ్ఱగా. అదిచూసి ఆనందించడం ఒక అలవాటైన సాంప్రదాయం ఆడవాళ్ళకి. ఎంతగొప్పగా ఖరాబైతే ఆ పెళ్ళికొడుక్కి అంత డిమాండుంటుంది వాళ్ళదృష్టిలో! అదోసరదా!

ఎడిటర్స్ మెయిల్

తారలకూడా వాళ్ళ అమ్మలు ఎందుకుంటారు ?

వుండకపోతే ఎవడైనా గడుగ్గాయి తటస్థపడి అకాస్తా కానిచ్చి ఏగురువాయూరో పట్టుకుపోయి పెళ్ళాడేస్తే?!

చాలామంది విషయంలో యిదే నిజం!

మొరార్జీదేశాయ్ యూరిన్ త్రాగుతాడట ? అసహ్యంగా వికారంగాలేదూ వింటుంటే ?

మనసాంప్రదాయంలో పాస్‌కు పోయొస్తే వెంటనే కాళ్ళుకడుక్కోవాలి. అదే ముస్లిమ్సు అయితే మొత్తంకడుక్కుంటారు శుభ్రంగా. ఆయనేమో ఒంటికి రాసుకునికూడా తిరగమంటారు! ఏమెడికల్ సైంటిస్టులూ నోరెత్తడంలేదు. ఏ రాజకీయనాయకుడూ యిదేమిటని ప్రశ్నించడంలేదు. వరసచూస్తే చాలామందికున్నట్టు అనిపిస్తోంది ఆ అలవాటు!

బి. కె. సుధాకర్—చిత్తూరు

చరణ్‌సింగ్ ఇందిరాగాంధీని తన సోదరి అన్నారు ?

ఏదో వరస తగిలిస్తే తప్ప ఏదీచెయ్యలేడు మగాడు!

టి. ఎస్. ఆర్. శర్మ—మచిలీపట్నం

కాగడా ముఖచిత్రాలమీద ఆయా తారల్ని గురించి వర్ణిస్తారు మీరు. గత సంచికమీద విజయనిర్మల కృష్ణల ముఖచిత్రాలు వేశారే గాని వర్ణించలేదు. పక్షపాత బుద్ధి బయటపడిపోయింది. ఏమంటారు ?

వర్ణించానుగాని ఆఫ్‌సెట్‌కు వెళ్ళే ఆ ఫారంలో ఆ బిట్‌ను జతపరచడం మరచిపోయారు ప్రింటర్సు. కనీసం ఆ బొమ్మలు ఏ చిత్రంలోవో అదైనా రాసి తీరాలిగా ? కాగా అది కేవలం ఇందిరాగాంధీమార్కు మిస్టేక్!

కె. సత్యనారాయణ—కాకినాడ

సినిమా తారలు మొదట సన్నంగా వస్తారు. తర్వాత తర్వాత లావెక్కుతారు. ఏమిటి కారణం ?

పదే పదే పడే ఫ్రూట్ జ్యూస్!

ఇ. ఎస్. రాజు—పిప్పర

మద్రాసుకు షూటింగుకి వచ్చినప్పుడు 'సాయంత్రం నా రూముకి వచ్చి కనిపించు' అన్నాడట శతృఘ్నసిన్హా దీపతో! ఏం జరిగుంటుంది ?

హిందీ వాళ్ళకి తాగి తాగించడం మొట్టమొదటి అలవాటు. ఆతర్వాత ఏం జరిగిందన్నది ఏ తారకూ తెలియదు! చాలామంది ప్రముఖ తారలకు జరిగాయి యీ సంఘటనలు!

మీ మంజుల హీరోయిన్‌గా మీరు హీరోగా మీ 'సాయిబాబా' డాక్టరుగారు విలన్‌గా మేకప్పు లేకుండా ఓ న్యూవేవ్ సినిమా లాగి పారెయ్యకూడదూ ?

కూడును. కాని ఆయన విలన్‌గా పనికిరాడు. మధ్యలో కామెడీ వస్తుంది. మనకున్న మంచి అలవాట్లు కొన్ని ఆయనకు లేవు. రావు కూడా!

ఒక పత్రికలో గీతాంజల్ని గురించి శోభన్‌బాబు చెబుతూ ఆమె 'నా చెల్లెలు' లాటిది అన్నాడు. నిజమేనా ?

నయం! చరణ్‌సింగ్‌లా 'అరెస్టు' చేసి 'లోపల' పారెయ్యలేదు! 'చెల్లెలు' అన్నమాట భయంకరంగా వుంటోంది రానురాను!

శర్మగారూ! పూర్వంలాగే రాజులపరిపాలన మళ్ళీవస్తే ఎలా వుంటుందంటారు?

వర్ణనలతో కడుపుబ్బనవ్వించి రోజుకో అగ్రహారం కాజేసే వాణ్ణి! రామలింగళ్ళా రాయలవారి అంతఃపురాలు గాలిస్తూ వాళ్ళ వాళ్ళకి ఎక్కడెక్కడ ఎంతెంత పుట్టుమచ్చలున్నాయో చెప్పేస్తానని బ్లాక్‌మెయిల్‌చేసి పక్క కుర్చీలో దర్జాగా కూర్చునేవాణ్ణి! పాడురోజులొచ్చాయి ప్రజాస్వామ్యం పేరుతో!!

మద్రాసు వచ్చినప్పుడు మిమ్మల్ని పర్సనల్‌గా కలుసుకుందుకు వీలౌతుందా?

నాకంటూ సొంతం ఓయిల్లులేదు. దానికో ఘూర్ఖాలేడు. నిశ్చింతగావచ్చెయ్యొచ్చు!

పెమ్మరాజు రామకృష్ణ—ఉండి

ఆంధ్రోద్యమంలో పరస్పరం ద్వేషించుకున్న తెన్నేటి, మూర్తి రాజు ఒకవేదికమీదకు వచ్చారిప్పుడు. తెన్నేటి మూర్తిరాజు పాదయాత్రకు ఆశీస్సులు అందజేశారు. ఏమంటారు?

రాజకీయాలన్నవి మరీ ఇసకవీధి అయిపోయాయి. అవసరాలు తప్పితే ఆశయాలెక్కడ చచ్చాయిగనక!

లతీఫుద్దీన్ అహమ్మద్—సుల్తానాబాద్

మా పొరుగింటావిడ కాగడాను అసహ్యించుకుంటుంది. చిత్రం ఏమిటంటే ఒక రోజున సడన్‌గా లోపలకు వెళ్ళేసరికి కాగడా చదువుతోంది. ఏమిటంటారు ఆ మనస్తత్వం?

ఛీ ఛీ, తప్పుతప్పు ఒద్దుఒద్దంటూ గుండెలకు చేతులడ్డంపెడుతూనే క్రమక్రమంగా కమ్మగా లొంగిపోయిందో కావిడ సరిగ్గా అలాటిదే. మనస్సుకుండే నీతి దేహానికుండదు!

రాంబాబు—నరసారావుపేట

భర్తలేని ఇందిరాగాంధీని శ్రీమతి అని ఎందుకు అంటున్నాం?

అధికారానికున్న విలువ అది. భర్తలేకపోయినా వున్నదానివే అంటే మురిసిపోతుంది ఆడదన్నది అంతస్తునిబట్టి! అదొకరకం 'జనంపట్టినకాకా'!

యార్లగడ్డ రాజేశ్వరరావు—పాలకొల్లు

నేటియువతరంపై మీ అభిప్రాయం ?

ఉబ్బేసి ఉపయోగించుకున్న తర్వాత ముసలివాళ్ళు ముచ్చటగా ఒదిలేస్తున్న ఒకరకం తరం!

ఎం. ప్రసాద్—పెద్దశ్రీరాంపురం

లక్ష్మికి ఒకప్పుడు పరీక్షఫీజు కట్టడానికి పదిహేనురూపాయలు లేకపోయాయట. నిజంగా అంత పేదస్థితిలో వుండేవారా ? నిజమేనా ?

వాళ్ళ అమ్మ రుక్మిణి. ఆ తరంలో గొప్పవెలుగు వెలిగిన ప్రఖ్యాతతార. ఆకాలంలో దర్శకుడు వై. వి. రావుకీ హీరో నారాయణరావుకీ మధ్య నలిగి నలిగి క్రమంగా శిధిలమైపోయింది. కూతుర్ని కష్టపడి చదివించుకుంది. కుర్రది పవిత్రంగానే పెరిగింది. అకస్మాత్తుగా ప్రతికేవాళ్ళకి పదిహేను రూపాయలు కాదుకదా పదిహేను పైసలు పుట్టవు! నిజమే!

ఏపిల్లయింటికైనా వెళ్ళి సడన్‌గా మీరు చెయ్యిపట్టుకుంటే ఆమెభయపడి బయటకు గెంతిందంటే ఏంచేస్తారు ?

నాకారణంగా ఆమెకు కొత్తగా ఏదో పోతుందనుకున్న చోటికి నేనెందుకు పోతానసలు!

సి. వి. చలపతిరావు—గుడివాడ

మీదృష్టిలో యీసృష్టిలో అర్ధంలేనిది ఏది ? వ్యర్థంకానిది ఏది ?

అర్ధంలేనిది మనస్సులో లేకుండా పైకి చెప్పేనీతి. వ్యర్థం కానిది కృషి

ఎందరో స్త్రీలు. కాని కొందరే అందగత్తెలు....?

అందర్లోనూ అందముంటుంది ఎక్కడో ఒకచోట! బాగామాడండి!


ఎన్నో పత్రికలు. కాని కాగడాయే కావాలనిపిస్తుంది. కారణం ?


ఇక్కడొరకకం అందం వుందిగనుక!

మందలపురోశయ్య—బండ్లవారిపాలెం

దొంగలకు దొంగలో అదరగొట్టేసింది ప్రేమ. ఎక్కణ్ణుంచి వచ్చింది ?

చాలాకాలంగా గ్రూపుడాన్సర్సులో వున్నది. ఇప్పుడొచ్చింది టైమ్. చాలామంది వున్నారలాటి సుందరాంగులు రిచేల్ బ్రతుకులు బ్రతుకుతూ!





ఎడిటర్స్ మెయిల్

వి. ఎస్. రావు—బందరు

ఆశించింది అందుబాటులోకి రానప్పుడు నిరాశేగదా మిగుల్తుంది?

తాత్కాలికంగా అందుబాటులోకి రాక పోవచ్చు. కృషితోనాస్తి దుర్భిక్షం. ఉద్యోగం లేదుగనుక ఫుడ్ లేదు అని నీరసిల్లేవాడు చచ్చిన శవంతో సమానం. తన తిండికోసం తను కాఫీ హోటల్లో కప్పులు కడుక్కోవచ్చు. అలాగే ఆశించింది ఎందుకు అందుబాటులోకి రావడంలేదో ఆకారణాన్ని వూహించండి ముందు. ఏ లోపం కారణమో ఆ లోపాన్ని మీరు సవరించుకోండి!

ఎస్. ఆర్. అవధాని—రాజమండ్రి

శర్మాజీ! జీవితంలో మీధ్యేయం ఏమిటి?

నేను బాగాతినడం, నలుగురికీ 'పెట్టడం'!

మగవాడు తను శ్రమపడకుండా ఆడదాన్ని 'సుఖ' పెట్టవచ్చును. ఎలాగో చెప్పండి చూద్దాం!?

హౌరా మెయిల్లో కుపే కంపార్టుమెంటు తీసుకోండి. మీ పని మెయిల్ చేస్తుంది మీకుగా మీరు కదలకుండా!

ఎస్. ఆర్. అవధాని—రాజమండ్రి

రొమేన్స్‌లో ఆడపిల్లల పిర్రలమీద బాదడం అలవాటయింది తెలుగు హీరోలకు. ఏమిటీమార్పు?

మూత లూజయి తొందరగా వూడిరావాలంటే తిరగేసి ముడ్డిమీద మూడు దెబ్బలు కొడతాం బ్రాందీబాటిల్ని. మందు మూతలోకిచేరి కాస్తలూజయితే తొందరగా వస్తుంది మూత. ఈ కాలపు సినిమా పిల్లలకి ఆటెక్నిక్ అవసరం అన్నారు ఒకసారి బి. ఎ. సుబ్బారావు గారు. లేకపోతే ఎంతదొల్లించినా ఏదీ రాలడంలేదట!

మనుషులుచేసిన దొంగలులో మంజుల బాగుందా సంగీత బాగుందా మీకు?

మంజుల పాతబడిపోయింది. సంగీత కొత్తది. వెరెటీ. అందచందాలెక్కువ కనిపించడం సహజం!

తరంమారింది. కొత్తపిల్లల్లో మీ కెవరు నచ్చారు?

కరణంగారికొడుకు తగులుకున్న కూలిపిల్ల. బలంగా బొద్దుగా ఎదిగి దిగేసే గునపానికి చటుక్కున చోటిచ్చే గుల్లనేలలా కమ్మగా వుంది. పేరంటారా ఎవతె ఎవత్తో ఏ నిర్మాతా చెప్పడం లేదిప్పుడు!

తరంమారిందిలో మందుకొట్టి విశంతువు మరదలుదగ్గర పడుకుంటూ వుంటాడు ముసలాడు. ఆమె ఏడుస్తుంది తప్పితే వద్దని చెప్పదెప్పుడూ. అలాటి ఆడది వుంటుందా?

ఇష్టంలేదని చెబితే రోజూ ఏదోనెపం మీద చావుదెబ్బలు కొడతాడు. ఇల్లొదిలి పారిపోవడానికి భయం. కనుక లొంగి పడుంటుంది. ఆకలికి రుచితో పనిలేదన్నట్టుగా ఆ క్షణంలో తను కూడా అనుభవిస్తుంది ఎంతో కొంత సుఖం, తర్వాత కాస్త ఏడిచినా!

అందంగా లేకపోయినా ఎత్తరగా బాగుంది కదూ ఆ మరదలు?

బాగున్నా బాగుండకపోయినా ఎంత ఎత్తరగావున్నా ఏడుపు ముఖాలజోలికి పోలేనునేను! నేను తనను ఏడవాలన్న కోరికున్నచోటికే పోతాను!

ఎ. వీరబ్రహ్మచారి—మిర్యాలగూడెం

జయమాలిని డాన్సుప్రోగ్రాం జరిగిందిక్కడ. తెరమీద కనిపించే సరుకేదీ కనిపించలేదు. కారణం?

కాస్తంతవుంటే గంపంత చేస్తుంది కెమెరా. ఎదురుగా వున్న ప్రతిఆడదీ అలాగే వుంటుంది. సీలమండలదాకా చీరకట్టిందికదా అని మోకాళ్ళదాకా వుంటుందనుకుంటే ఎలా!!

బచ్చు వీర్రాజు—రాజమండ్రి

చిత్రాలలో హీరో హీరోయిన్సుగా నటిస్తూ బయటకూడా అలా అన్యోన్యంగా మసులుకునే 'జంట' ఏదైనా వుందా మీ దృష్టిలో?

అన్యోన్యతకు అవకాశంలేని జీవితాలు అవి అవసరాలు కలుపుతూవుంటాయి. అంతే! ఈ హీరోకి ఆహీరోయిన్ అన్నదానికి అసలు అవకాశంలేదు!

లతీఫుద్దీన్ అహమ్మద్—సుల్తానాబాద్

నేను నాగేశ్వరరావు పిచ్చోణ్ని. ఆయనా ఆయన మీద మీ విమర్శలు చదువుతున్నప్పుడు కోపంరాదా. కారణం ఏమిటి?

నిజం అన్న దాన్ని నిష్ఠూరంగా కాకుండా నిశితంగా చెప్పగలిగినప్పుడు మీకేకాదు ఆయనకూ వుండదు కోపం. అందుకే మా అన్యోన్యత నాటికీ నేటికీ అలాగే వుంది. వుంటుంది!

పి. వి. చలపతిరావు—గుడివాడ

పెళ్ళికి ముందుకంటె పెళ్ళయిన తర్వాత ఆడపిల్లకు సీటు పెరుగుతుంది. కారణం?

చిరిగిన తర్వాత అది పెరగడానికే అవకాశముంటుంది గాని తరగడానికి అవకాశముండదు. కావాలంటే చూడండి చొక్కా కాస్త చింపుకుని!

పి. ఎమ్. ఒడ్డి—భీవండి

సినిమాల్లో హీరో హీరోయిన్లు తొలిసారి కలుసుకున్నప్పుడే ప్రేమలో పడిపోతారు. నిజ జీవితాల్లో అలా జరగదు. ఎందువల్ల?

నిజ జీవితాల్లోకూడా భావాలు పుడతాయి గాని భయాలు జాస్తీ! ఎవరో ఒకరు ధైర్యంచేసి చెప్పేసినా చెయ్యిపట్టుకున్నా అప్పుడు కాకపోతే తర్వాత అయినా దార్లోపడి నడక్క తప్పదు ఆ బండి!

టి. వి. ఎస్. అవధాని—వేల్పూరు

కొంతకాలం చనువు పెరిగితేతప్ప ఆడదాన్ని అడగలేం. మీరేమో పరిచయంలేని దాన్ని కూడా అర్ధాంతరంగా అనుభవించెయ్య వచ్చునంటారు. కాశీ మజిలీ కథలు బాగా చెబుతారు మీరు....?

నిజానికి కొన్ని జీవితాలు కాశీమజిలీలే. అందరివీ కాశీమజిలీలైతే వింతకు అవకాశమెక్కడుంటుంది? ఓరోజున మీ వేల్పూరు నుంచి అడ్డదార్ని నడిచి వరిఘేడు వెడుతున్నాను. రెండు రోజులుగా చిరుజల్లులు పడుతూనేవున్నాయి. దార్లో ఆ చిరుజల్లు కుంభవృష్టిగ మారింది. దగ్గర్లోవున్న పశువుల సాలలోకి దూరాను. ఎవరూలేరు. నాలాగే ఓకూలిపిల్ల గంపనెత్తి మీద బోర్లించుకుని తడుస్తూ పరుగెత్తుకొచ్చి లోపల దూరింది. అసలే తడిసిందేమో—అందునా పరుగెత్తిందేమో బలమైన భాగాలు పైకీ కిందికీ కదలిపోతున్నాయి. అటుకేసే చూడ్డం మొదలుపెట్టాను. సిగ్గుతో కాస్త సవరించుకుంది. మతిపోయి ఒళ్ళు వేడెక్కింది ఆ బలమైన దేహాన్ని నిలువునా చూడగా చూడగా. వర్షం ఏకధారగా నాఅదృష్టానికి మారుపేరుగా రెండు గంటలు కురిసింది. హోరున కురిసేవర్షమూ యీదరగాలీ చలీ ఒంటరితనమూ వీటికి జతపడ్డ వయస్సులూ చూపుల్ని కలిపాయి. 'చలిగా లేదూ' అన్నాను. కాస్త భయంగా సిగ్గుగా ముఖం అటు తిప్పుకుని చిన్నగా నవ్వుకుంది. దగ్గరకు రమ్మన్నట్టుగా కళ్ళుకదిపాను. రాలేదు. అక్కడే నించుంది. ఇష్టంలేనిదైతే "ఎవడ్రా నువ్వు" అంటుంది. లేదా గంప తీసుకుని చట్టున చక్కాపోతుంది వర్షంలోనే. ఆడది నిలబడ్డ తీరులో చెప్పొచ్చు ఆలోపలిభావాన్ని. తర్వాత కథ సక్రమంగా సాగిపోయిందనుకోండి. ఇంతకీ చెప్పేదేమిటంటే అదృష్టం అర్ధాంతరంగా మీదపడ్డప్పుడు చనువులూ పరిచయాలూ అక్కర్లేదు. ప్రకృతీ పరిసరాలూ వాతావరణం విసిరేస్తాయి ఒకరి మీదకు ఒకళ్ళని. పనయిపోయిన తర్వాత ఆయిద్దరూ కూడా ఆశ్చర్యపోవచ్చు ఏమిటీ వింత అని!



సీను చూస్తూంటే 'నాట్లు' ఫలించి పొలం పంట కొచ్చినట్టుగా కనిపిస్తోంది. అయితే 'కోత' కింకా తగిన వ్యవధి వున్నజాడ కూడా కనిపిస్తోంది ఆ పిల్ల చూపుల్లో. బాట సుగమమై బిడ్డ బహు జాగ్రత్తగా బయటపడాలంటే కాపు అప్పుడప్పుడు 'కలుపుమొక్కలు' ఏరిపారేసి బలానిగ్గాను కాస్త 'ఎరువు' వేస్తూ వుండాలి. మురళీ మోహన్ రోజారమణికి చెబుతున్న పాఠాలేమిటో "గంగ యమున సరస్వతి"లో తెలుస్తుంది!

Printed by M. Mallikarjuna Rao at Bhanodaya Printers, No. 18, 1st Cross Street, C.I.T. Nagar, Madras-35.
Editor : K. Kameswara Sarma. Phone : 442036. Publisher : DOCTOR Phone : 441316.

KAGADA 1-11-77 16 R. N. No. 8223/57 REGD. No. M. 7567. Re. 1

కాగడా

పత్రికల రాతలు ఖండించాను
హీరోతో "అదేదీ" లేదన్నాను
మనసిచ్చాను : తనువిచ్చాను
మనసూమార్కెట్టూరెండూఫినిష్



ట పరువాల్ని దాచగలదేమోగాని కళ్ళు మనసులోని మర్మాన్ని దాచలేవు. ఆచూపు భర్తవైపు కాకుండా మరోవైపు విసిరిందా కొంపకు నిప్పెట్టినట్టే! "అర్థాంగి"లో జయసుధ!

చరిత్రలు నాకూ తెలుసు: ఎన్.టి.ఆర్.